www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 48 శుక్రవారం, జూలై 03, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే

# ఉమ్మడి లక్ష్యం

### - భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం

● జపాన్ ప్రధాని సనాయె తకాయిచి ● ఢిల్లీలో మోడీతో ద్వైపాక్షిక సమావేశం ● ఇరుదేశాల మధ్య పలు కీలక అవగాహనా ఒప్పందాలు



న్యూఢిల్లీ ,జూలై 02 : భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడ్డాయి. భారత ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచి గురువారం ఢిల్లీలో ప్రధాని మోడీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహనా ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జపాన్ ప్రధాని సనాయె తకాయిచి మాట్లాడుతూ స్వేచ్ఛా యుత, సుసంపన్నమైన,

మిగతా2లో...

## మూసీ సుందరీకరణ ప్రాజెక్టు

# మొదటి దశకు ఆమోదం

### - రూ.7,345కోట్లతో మొదటి దశ పనులకు గ్రీన్ సిగ్నల్

● వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేస్తూనే కోర్టులో సవాల్ ● ఇక స్కూళ్లు, కాలేజీల్లో టీచర్లకు కూడా మధ్యాహ్న భోజనం ● సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మొత్తం 6,278 పోస్టుల మంజూరు ● గిడ్డంగులు, నవోదయ విద్యాలయాలకు పలుచోట్ల భూ కేటాయింపులు ● తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



హైదరాబాద్,జూలై 02 : తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7,345కోట్లతో మొదటి దశ పనులు చేపట్టనున్నారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం తీసుకుంది.కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి , సీతక్కలు వివరించారు. ఉపాధి హామీ మిగతా2లో...



## భట్టితో సిఎస్ మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్,జూలై 02 : రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం మధ్యాహ్నం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ సీఎంను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు క్షేమ సమాచారాలు చర్చించారు. సిఎస్‌గా నియమితులయినందుకు జాజును భట్టి అభినందించారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు

# త్వరలో టెండర్లు

● తుది దశలో స్థలాల సేకరణ ● దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ● 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల నిర్మాణం ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,జూలై 02 : క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం నాడు మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్దిదారులకు మిగతా2లో...



## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

### - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,జూలై 02 : అసత్యాలతో ప్రజలను మభ్యే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని..

మిగతా2లో...

## గురుకులాల టెండర్ల అవినీతిపై

# చర్చకు సిద్ధం

● ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే చర్చిస్తాం

● కెసిఆర్ లాగా కడప కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వలేదు

● బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొన్నం విమర్శలు



హైదరాబాద్,జూలై 02: గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ సవాల్‌తో మంత్రులు గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని.. కానీ రాజ్యాంగంలో ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. మిగతా2లో...

## కాంగ్రెస్ వర్సెస్

# బీఆర్ఎస్

● అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు ● మాటల : గన్‌పార్క్ వద్దకు వచ్చిన మంత్రులు జూపల్లి, యుద్ధంతో : పొన్నం, అడ్లూరి, అజహరుద్దీన్ ● వేడెక్కిన తెలంగాణ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత గన్‌పార్క్‌కు వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతల యత్నం ● రాజకీయం : హరీశ్‌రావు సహా పలువురి నాయకుల అరెస్టు



2లో

## కవిత ఉప్పల్ భూపోరాటానికి పిలుపు

### - ఎక్కడిక్కడే టీఆర్ఎస్ కార్యకర్తల అరెస్ట్



2లో

## సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

● సీతక్క నాయకత్వంలో పలు అంశాలపై చర్చ

● ఏజెన్సీలో అదనంగా 2వేల ఇందిరమ్మ ఇళ్లకు వినతి



2లో

# మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా తొలగించారని మండిపడ్డారు. దీని స్థానంలో విబిజిరామ్ పథకం తేవడం దుర్మార్గమని అన్నారు. విధిలేని పరిస్థితిలో దీనిని ఆమోదిస్తూనే, దీనిపై న్యాయపోరాటం చేయాలని కేబినేట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అమల్లోకి తెచ్చిన 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై రాష్ట్ర మంత్రివర్గం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది ఫెడరల్ , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసులపై చర్చించారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి మార్పులు చేయవద్దని గత జనవరిలోనే అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, మరోసారి కేంద్రానికి నిరసన తెలపాలని నిర్ణయించారు. అయితే, ఇతర రాష్ట్రాలన్నీ దీనికి ఆమోదం తెలపడం, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఈ చట్టాన్ని జులై 1 నుంచి రాష్ట్రంలో అమలు చేసేందుకు నోటిఫికేషన్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కానీ, ఈ నిబంధనలపై సుప్రంకోర్టులో న్యాయపోరాటం చేయాలని, పార్లమెంట్‌లోనూ కేంద్రాన్ని నిలదీయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, పాలు , మధ్యాహ్న భోజనాన్ని ఇకపై వారితో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కూడా అందించాలని కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించే సంకల్పంతో పాటు, భోజన వితరణలో జవాబు దారీతనం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు లక్షన్నర మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, పాఠశాల సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది.కొత్తగా అందుబాటులోకి వస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ ఎత్తున నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్ నగర్, ఎల్.బి.నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా మొత్తం 6,278 డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ పోస్టులు, 4,235 ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, ఇక్కడ అందించే వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు కూడా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్-ఎ పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి ఈసా, ఉస్మాన్ సాగర్ నుంచి మూసా ప్రవాహాలు ప్రారంభమయ్యే చోటు నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి పనుల కోసం రూ. 7,345.12 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పనులు , నిర్వహణ కోసం నూతనంగా 147 పోస్టుల సృష్టికి, అలాగే ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు అంగీకారం తెలిపారు. నిత్యావసర వస్తువుల గోదాముల నిర్మాణానికి గాను తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేటు ప్రకారం భూములను కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంట గ్రామంలో 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్ గ్రామంలో 10 ఎకరాల భూమిని కేటాయించను న్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందు కు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలకు స్థలాలను కేటాయి స్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యా ర్థులతో పాటు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నుంచి, సిబ్బంది నుంచి ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం దీనిపై సానుకూలంగా స్పందించింది. ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు, ఒత్తిడి లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని క్యాబినెట్ అభిప్రాయ పడింది. తాజాగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో ఈ ప్రతిపాదనకు అధికారికంగా ఆమోద ముద్ర వేశారు. విద్యార్థులతో పాటు ఒకే పంక్తిలో ఉపాధ్యాయులు కూడా భోజనం చేయడం వల్ల పాఠశాలల్లో సమానత్వం పెంపొందడమే కాకుండా, భోజనం నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడానికి వీలవుతుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయంపై ఉపాధ్యాయ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రతి పేద కుటుంబానికి ఇల్లు' అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్‌ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్‌ఎస్

**హైదరాబాద్,జూలై 02:** రాష్ట్రంలో రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో హైదరాబాద్ నగరం అట్టుడికింది. నాయకుల మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో గురువారం హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రాష్ట్ర అప్పు, గురుకుల విద్యాసంస్థల టెండర్లలో అవినీతి అంశాలపై కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతల మధ్య మాటలు తీవ్ర దుమారం రేపాయి. రైతాంగానికి ప్రభుత్వం చేసిన సంక్ష?మంపై చర్చకు సిద్ధమా? అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.ఆ సవాల్‌ను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. తాను చర్చకు సిద్ధమనీ, స్థలం, తేదీ చెప్పాలని ప్రతి సవాల్ విసిరారు. రాష్ట్ర అప్పు రూ.3.50 లక్ష?ల కోట్లని ప్రకటించారు. దీనిపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర అప్పులపై గణాంకాలతో సహా చెప్పేందుకు బీఆర్‌ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌కు గురువారం ఉదయం 11 గంటలకు వస్తానని అన్నారు. ఇంకోవైపు గురుకుల విద్యాసంస్థల టెండర్లలో రూ.రెండు వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ మాజీమంత్రి హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు.దీన్ని సవాల్ చేస్తూ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజహరుద్దీన్ గురువారం ఉదయం 10 గంటలకే గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఇదే సమయంలో తెలంగాణ భవన్‌కు కేటీఆర్, హరీశ్‌రావు వచ్చారు. అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. పూర్తి వివరాలతో ఇక్కడికి వచ్చామని చెప్పారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ కాకుండా మాజీమంత్రి హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు రావాలని సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు వచ్చేందుకు యత్నించారు. కారులో కూర్చొగానే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మంత్రులేమో రమ్మంటారు, పోలీసులేమో గన్‌పార్క్ వద్దకు



వెళ్లకుండా అడ్డుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. అదే సమయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్‌లకు ఆయన ఫోన్ చేశారు. వారు లిఫ్ట్ చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కారులో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో దిగి నడుకుంటూ వెళ్లేందుకు యత్నించారు.దీంతో పోలీసులు హరీశ్‌రావు, ఇతర నాయకులను అడ్డుకుని అరెస్టు చేశారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావును మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, పి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఇంకోవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్ వద్ద కేటీఆర్ వేచి చూశారు. అయితే జూపల్లి కృష్ణారావు గన్‌పార్క్ వద్దకు వెళ్లారు. గన్‌పార్క్ వద్దకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్ అక్కడికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. నా మాటలకు కట్టుబడి ఉన్నా : జూపల్లికేసీఆర్ హయాంలో రాష్ట్ర అప్పులపై తన మాటలకు కట్టుబడి ఉన్నానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.7.30 లక్ష?ల కోట్లని వివరించారు. ఈ అప్పునకు సంబంధించిన గణాంకాలు తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. గురుకుల టెండర్లలో అవినీతి జరగలేదు : అడ్లూరి, పొన్నంగురుకుల విద్యాసంస్థల టెండర్లలో అవినీతి జరగలేదని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ అన్నారు.అవినీతి జరిగినట్టు నిరూపిస్తే దేనికైనా రెడీ, అవసరమైతే మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని చెప్పారు. నిబంధనల ప్రకారమే టెండర్ల ప్రక్రియను అధికారులు నిర్వహించారని వివరించారు. దీన్ని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారిక కార్యక్రమాల్లో ఉండగా ఫోన్ కాల్‌కు స్పందించలేదనీ, పిరికివాళ్లమని అనడం హాస్యాస్పదమని చెప్పారు. సీఎంకు దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలు పెట్టాలి : కేటీఆర్ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తొడగొట్టి తోకముడిచారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్‌లో కుర్చీ వేసి మూడు గంటలు వేచి చూసినా రాకుండా పారిపోయారని విమర్శించారు. తాము గన్‌పార్క్ వెళ్లకుండా పోలీసులతో అడ్డుకుని డ్రామాలు ఆడారని అన్నారు. తమతో చర్చించే దమ్ము వారికి లేదన్నారు. హరీశ్‌రావు, ఇతర నేతల్ని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమస్యలపై చర్చించే దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను పెట్టాలని డిమాండ్ చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు సహించబోరని అన్నారు.జూపల్లి రాజీనామా చేయాలి : హరీశ్‌రావుఈ ప్రభుత్వం సవాళ్లు చేసి చివరకు తోకముడిచిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు.మంత్రులు గోల్ కొడతామనుకుని సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.ఎనిమిది లక్షల కోట్ల అప్పు అయ్యిందని ఆరోపిస్తూ తెలంగాణ భవన్‌కు వస్తానని సవాల్ విసిరారని అన్నారు. కేటీఆర్, తాను తెలంగాణ భవన్‌లో ఉంటే చర్చకు రాలేదన్నారు. పాలమూరు పౌరుషం ఉంటే జూపల్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిన్న రూ.ఎనిమిది లక్షల కోట్లనీ, ఇప్పుడు రూ.ఏడు లక్షల కోట్ల అప్పు అంటున్నారని విమర్శించారు. గురుకుల టెండర్లలో అవకతవకలు జరిగాయన్నారు. అవినీతి చేసినందుకే పోలీసులను అడ్డుపెట్టుకుని మంత్రులు తప్పించుకున్నారని అన్నారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ వద్ద మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సర్కారు నడవడం లేదనీ, సర్కర్ నడుపుతున్నారని విమర్శించారు.

# సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు. 'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా?. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా..? రూ.5వేల కోట్లా..?. బీఆర్‌ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే.. ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం.

మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది. బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆర్‌ఎస్పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# కవిత ఉప్పల్ భూపోరాటానికి పిలుపు

**హైదరాబాద్,జూలై 02 :** రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులను, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ఎక్కడిక్కడే అరెస్టు చేసారు. టీఆర్‌ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటానికి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పోరాటం కొనసాగనుంది. ఈ మేరకు ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టీఆర్‌ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు.

అయితే, భూపోరాటానికి వెళ్తారనే సమాచారంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీఆర్‌ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. దీంతో ముందస్తు అరెస్టులను ఆ పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. మరోవైపు, ఈరోజు ఉదయం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటం జరిగే ప్రాంతానికి కల్వకుంట్ల కవిత చేరుకోనున్నారు. దీంతో ఆ ప్రాంతంలో మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

**హైదరాబాద్,జూలై 02:** సచివాలయం లో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆదివాసి ,గిరిజన శాసన సభ్యులు కలిశారున. పలు అంశాలపైన సీఎం కి వినతి పత్రాలు అందించారు. ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనం గా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకం అమలు చేయాలని అన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేయాలన్నారు. అలాగే ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అశ్వరావుపేట ఎంఎల్ ఏ జారే ఆదినారాయణ,పినపాక ఎంఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,ఇల్లందు ఎంఎల్ ఏ కోరం కనకయ్య,భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్ రావు,ఖానాపూర్ ఎంఎల్ ఏ వెడ్మ బొజ్జు ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్,అజారుద్దీన్ కూడా ఉన్నారు.

# గంజాయి స్మగ్లర్ల కొత్త ఎత్తులు

- స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లలో గంజాయి
- హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్‌లో గుర్తింపు
- వివరాలు వెల్లడించిన నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,జూలై 02 :** దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్సిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. దీంతో ఇక పోస్టల్ పార్సిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని కేంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఎస్‌ఆర్ నగర్, గుడిమల్కపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్సిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని.. హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్సిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్సిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తాన్నారు. అనుమానాస్పద పార్సిళు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.గురువారం మీడియాతో మాట్లా డుతూ.. అధికారులు, గుడిమల్కపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. స్పీడ్ పోస్ట్, కొరియర్ సేవల ద్వారా 21 రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు సహా పలు నగరాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు.

# ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణం భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్, జపాన్ కూడా ఉన్నాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే దేశాలుగా రెండు దేశాలు కలిసి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు.

ఈ కార్యక్రమాల ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక పురోగతి మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాని మోడీ తనను 'అందమైన చెల్లెలు'గా సంబోధించడం సంతోషంగా అనిపించిందని తకాయిచి చెప్పారు. భారత్‌తో జపాన్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని అన్నారు. ఇటీవల తాము నవీకరించిన "ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్" ( ఎఫ్ ఓఐపీ) విధానానికి అనుగుణంగా భారత్‌తో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు.

# ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా కృషి చేయాలి

**-- మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్**





**బాలానగర్ జలై 03 (పీపుల్స్ న్యూస్)**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్‌లలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం చేరేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో డివిజన్‌లకు చెందిన బూత్ స్థాయి ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఫారం నింపే ప్రక్రియ, ప్రజలకు కల్పించాల్సిన సహకారం, ఎదురవుతున్న సమస్యలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి దూరం కాకుండా ప్రతి ఇంటికీ చేరుకొని ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని సూచించారు. ఫారం నింపే విషయంలో అవగాహన లేని వారికి ఓర్పుతో వివరించి, అవసరమైన చోట ప్రత్యక్షంగా సహాయం అందించాలని కోరారు. ఫారాల పంపిణీ కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించే బాధ్యతగా భావించి పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజల్లో అపోహలు తొలగిస్తూ, ఫారం ఎలా నింపాలి, ఏ వివరాలు నమోదు చేయాలి, ఎలాంటి పత్రాలు అవసరమవుతాయో స్పష్టంగా వివరించాలని సూచించారు. పంపిణీ సమయంలో ఎదురయ్యే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు, స్థానిక నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే కార్యక్రమం మరింత సమర్థవంతంగా సాగుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి రోజు ఫారాల పంపిణీ పురోగతిని సమీక్షిస్తూ, ఏ ప్రాంతం కూడా మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా కృషి చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఇంటింటికీ చేరుకోవాలని బూత్ స్థాయి ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల సహకారం కూడా ఈ కార్యక్రమం విజయానికి ఎంతో అవసరమని పేర్కొంటూ, అధికారులు ఇంటికి వచ్చినప్పుడు అవసరమైన వివరాలను అందించి, ఎన్యూమరేషన్ ఫారాన్ని సక్రమంగా పూర్తి చేయాలని ప్రజలను కోరారు. ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమన్వయం, పారదర్శకత, ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రతి అర్హ పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం అందరి బాధ్యత అని మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ స్పష్టం చేశారు.

# వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట పాఠశాలలో మద్యం మత్తులో వీరంగం.. కేసు నమోదు

**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్, జూలై 2 (పీపుల్స్ న్యూస్)**



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో ప్రభుత్వ పాఠశాలలోకి ప్రవేశించి ఉపాధ్యాయులు, విద్యార్థులను దుర్భాషలాడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన చెవుల రవి అనే వ్యక్తి మద్యం మత్తులో పాఠశాల ఆవరణలోకి ప్రవేశించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులతో పాటు చదువుకుంటున్న విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఘటనతో పాఠశాలలో కొంతసేపు ఆందోళన నెలకొంది.ఫిర్యాదు మేరకు వెంకటాపూర్ పోలీసులు నిందితుడిపై ప్రజా స్థలంలో న్యూసెన్స్ (పబ్లిక్ న్యూసెన్స్) చేసిన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల హెచ్చరిక:ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వంటి ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘికంగా ప్రవర్తించడం, ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

# ఓటు హక్కు సంరక్షణే లక్ష్యం... బాలానగర్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ఇంటింటి అవగాహన కార్యక్రమం

**-- కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ కింది పుష్ప రెడ్డి**



**బాలానగర్ జలై 03 (పీపుల్స్ న్యూస్)**
భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చూడాలనే లక్ష్యంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విస్తృత స్థాయిలో ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రజాస్వామ్యానికి ఓటు ఎంత విలువైనదో ప్రతి ఇంటికి వెళ్లి వివరించడంతో పాటు, ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవడం, అవసరమైన మార్పులు చేయించుకోవడం, కొత్తగా ఓటు నమోదు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.బాలానగర్ డివిజన్‌లోని వినాయక్‌నగర్, సంజీవయ్య కాలనీ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఓటరు నమోదు ప్రక్రియపై నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం, గడువులు తదితర వివరాలను వివరించారు. ఈ కార్యక్రమం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ కొండకింది పుష్ప రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పూర్తి బాధ్యతతో పనిచేస్తున్నారని తెలిపారు.ప్రజలకు వివరించిన ముఖ్యాంశాలు ఎస్ఐఆర్--2026 ద్వారా ఓటరు జాబితాను సమగ్రంగా సవరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం. మరణించినవారి పేర్లు, డూప్లికేట్ నమోదులు, తప్పుగా ఉన్న వివరాలను తొలగించడం. కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఫారం--6, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల సవరణ కోసం ఫారం--8 వినియోగించుకోవడం. ఆధార్ కార్డు, పాత ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో వంటి అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించడం. ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, ఓటరు సేవల వెబ్‌సైట్, ఓటరు సహాయ మొబైల్ అనువర్తనం ద్వారా సులభంగా నమోదు, సవరణలు చేసుకోవచ్చని తెలియజేయడం. ఇంటింటి వెరిఫికేషన్ ప్రక్రియ జూలై 31, 2026 వరకు కొనసాగనున్నందున ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి మాట్లాడుతూ "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైన హక్కు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలి. అవసరమైన మార్పులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ సూచనల మేరకు ఒక్క ఓటు కూడా కోల్పోకుండా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ అధికారులు, మహేందర్, హాజీ, అనిల్ తదితరులు పాల్గొని ఓటర్లకు అవసరమైన సమాచారం అందించారు. ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో పాల్గొని తమ ఓటును ధృవీకరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వెంకటాపూర్‌లో ముగ్గురు నిందితుల అరెస్ట్..

**- నాన్‌బెయిలబుల్ వారెంట్ అమలు**



**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్, జూలై 2 (పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎనబోతుల సాంబయ్య, రాజు, ఈశ్వర్‌లపై గత సంవత్సరం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు ప్రస్తుతం ములుగు న్యాయస్థానంలో విచారణ దశలో ఉంది.ఈ కేసులో నిందితులైన ముగ్గురూ న్యాయస్థానం నిర్దేశించిన గడువులో కోర్టుకు హాజరుకాకపోవడంతో, గౌరవ ములుగు న్యాయస్థానం వారిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.న్యాయస్థానం ఆదేశాల మేరకు వెంకటాపూర్ పోలీసులు గురువారం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ములుగు న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. పోలీసులు న్యాయస్థానం జారీ చేసిన వారెంట్‌ను అమలు చేసి, తదుపరి న్యాయపరమైన ప్రక్రియ కోసం నిందితులను కోర్టులో ప్రవేశపెట్టినట్లు సమాచారం.

# అధికారుల నిత్య పర్యవేక్షణ అవసరం

**- ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకూడదు.**

**-- అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు**



**బాలానగర్ జలై 03 (పీపుల్స్ న్యూస్)**
ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటు హక్కు పరిరక్షణలో ఏమాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని, అర్హత కలిగిన ఒక్క ఓటరి పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు అత్యంత బాధ్యతతో పనిచేయాలని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు గృహగణన పత్రాల పంపిణీ ఎలా జరుగుతోందో తెలుసుకునేందుకు ఆయన ఫతేనగర్ విభాగంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కలిసి పలువురు ఓటర్లను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు "ఇప్పటివరకు మా ఇంటికి క్షేత్రస్థాయి అధికారులు రాలేదు. గృహగణన పత్రాలు కూడా అందించలేదు" అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజల ఫిర్యాదును వెంటనే పరిగణనలోకి తీసుకున్న శాసనసభ్యులు సంబంధిత మండల అధికారికి ఫోన్ చేసి, పత్రాల పంపిణీలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ప్రతి ఇంటికి అధికారులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా పునర్విమర్శ అనేది కేవలం ఒక సాధారణ కార్యక్రమం కాదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు. ప్రతి అర్హుడైన ఓటరికి గృహగణన పత్రాలు అందించి, వాటిని సక్రమంగా నింపేందుకు అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయి అధికారులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ప్రజలకు అండగా నిలిచి, ఎవరూ ఇబ్బందులు పడకుండా చూడాలని ఆయన కోరారు. ప్రతి ఓటరి పేరు జాబితాలో సక్రమంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "అర్హత ఉన్న ఒక్క ఓటరి పేరు కూడా తొలగిపోవడానికి వీల్లేదు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అవసరమైతే నా దృష్టికి కూడా తీసుకురావాలి. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షించబడేలా అన్ని చర్యలు తీసుకుంటాం" అని మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యత్వ నమోదు బాధ్యులు గజ్జల నగేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రతి ఇంటికి గృహగణన పత్రాలు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు విలువైనదేనని, ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడటం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# మాదిగలు విద్యా ఉద్యోగాల్లో రాణించాలి

**- జిల్లా ఇన్చార్జి తిప్పరపు లక్ష్మణ్ మాదిగ**



**కుత్బుల్లాపూర్,జూలై 02 (పీపుల్స్ న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకొని మాదిగలు విద్యా ఉద్యోగాల్లో రాణించాలని జిల్లా ఇన్చార్జి తిప్పరపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం , కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులుకేశపాగ రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ లు హాజరై మాట్లాడారు. జులై 7న ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ మాదిగ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి, మహాజన సోషలిస్టు పార్టీ నాయకురాలు ఆరెకటిక జ్యోతి, బాచుపల్లి మండల్ అధ్యక్షులు ఏసన్న మాదిగ, విజయ్ మాదిగ, ఎర్రోళ్ల రామకృష్ణ మాదిగ, రాజేందర్ పిల్లె మాదిగ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# కైతలపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బోనాల శంకర్



**కూకట్ పల్లి, జూలై 02 (పీపుల్స్ న్యూస్) :** కైతలపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాల శంకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యం తో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి యువతలో ప్రత్యేక గుర్తింపు రావడంతో తాజాగా కైతలపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారన్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రతి ఉద్యమంలో ముందుండే నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం కార్యకర్తల్లో కొత్త ఉ త్సాహాన్ని నింపిందన్నారు. బోనాల శంకర్ నియామకం ద్వారా కైతలపూర్ డివిజన్‌లో పార్టీ సంస్థాగతంగా మరింత బలపడుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోందన్నారు. స్థానిక స మ స్యలపై ప్రజల తరఫున పోరాడుతూ, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని నాయకులు పేర్కొంటున్నారు. త్వరలో డివిజన్ స్థాయిలో బూత్ కమిటీలు, సభ ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం.

# ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ముసినిపెల్లి కుమార్ గౌడ్ నియామకం

## -- కార్యకర్తల్లో హర్షాతిరేకం

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 02(పీపుల్స్ న్యూస్)**
ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో అంకితభావంతో పనిచేసిన నాయకులకు గుర్తింపునిస్తూ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సూచనలతో, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నూతన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించారు. ఈ నియామకాలలో భాగంగా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన సర్పంచ్ ముసినిపెల్లి కుమార్ గౌడ్ గారిని ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముసినిపెల్లి కుమార్ గౌడ్ రాజకీయ జీవిత ప్రారంభం నుంచే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సాధారణ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ప్రజలతో నిరంతర అనుబంధం, పార్టీ పట్ల అచంచలమైన నిబద్ధత, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలతో క్రమంగా ఎదుగుతూ మండల స్థాయి నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీ కష్టకాలంలోనూ, విజయకాలంలోనూ సమానంగా పనిచేసిన నాయకుడిగా ఆయన సేవలు విశేషంగా నిలిచాయి. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, కొత్త కార్యకర్తలను పార్టీలోకి చేర్చడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రజలకు పార్టీని మరింత చేరువ



చేయడంలో ఆయన చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించింది. మంత్రి సీతక్క కు అత్యంత సన్నిహిత అనుచరుడిగా కొనసాగుతున్న కుమార్ గౌడ్ తెలంగాణ ఉద్యమ కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పలు ఆందోళనలు, నిరసనలు, ప్రజా ఉద్యమాలు, పాదయాత్రలు, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ పట్ల తన అంకితభావాన్ని చాటుకున్నారు. పార్టీ నిర్ణయాలకు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేయడం ఆయన రాజకీయ జీవితంలోని ప్రత్యేకతగా నిలిచింది. ఇంచర్ల గ్రామ సర్పంచ్‌గా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మంచి ప్రజానాయకుడిగా పేరు సంపాదించుకున్నారు. ఆయన నియామక వార్త వెలువడిన వెంటనే ములుగు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. పలుచోట్ల మిఠాయిలు పంచుకుని, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహిస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ నియామకం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, ముసినిపెల్లి కుమార్ గౌడ్ నాయకత్వంలో ములుగు మండలంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అవుతుందని, గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు యువత, మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేసే దిశగా ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నియామకం కేవలం ఒక పదవి మాత్రమే కాదని, ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇచ్చిన గౌరవప్రదమైన గుర్తింపని నాయకులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ముసినిపెల్లి కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామ ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో ములుగు మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ఓటర్ జాబితా లోని అర్హులందరికీ అందేలా చూడాలి

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమలి ఆనంద్**



**సనత్ నగర్, జూలై 02 (పీపుల్స్ న్యూస్) :** ఓటర్ జాబితా లోని అర్హులందరికీ అందేలా చూడాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమలి ఆనంద్ బీఎల్ఓ లను, బీఎల్ఏ లను విజ్ఞప్తి చేసారు. స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ప్రక్రియ లో భాగంగా సనత్ నగర్ నియోజకవర్గం బీజేపీ బీఎల్ ఎ 1,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమలి ఆనంద్ బీకె గూడా లో బీజేపీ నాయకుల తో కలిసి పలు బూతలను సందర్శించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు ఆకుల మహేష్, అశ్విని, సర్మనీ నరేష్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, ధర్మందర్, ఐలా శ్రీనివాస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో డీఎస్పీ భీమ్‌రెడ్డి - 2 కిలోల బంగారు ఆభరణాలు సహా భారీగా ఆస్తులు గుర్తింపు



**హైదరాబాద్:** రాష్ట్ర పోలీస్ శాఖలో ఉన్నతాధికారిగా ఉంటూ, అధికార బలంతో కోట్లాది రూపాయల అక్రమాస్తులు కూడబెట్టిన ఒక అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సంకిరెడ్డి భీమ్ రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని మొత్తం 16 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో జరిపిన సోదాల్లో కళ్లు చెదిరే స్థాయిలో ఆస్తులు, నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. రూ. కోట్ల విలువైన స్థిర, చరాస్తులు : డీఎస్పీ భీమ్?రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారని సమాచారంతో ఏసీబీ రంగంలోకి దిగింది. ఆయన నివాసంతో పాటు, బంధువులు, ముఖ్య అనుచరులు, బినామీల ఇళ్లపై ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, వందల ఎకరాల వ్యవసాయ భూములు, కిలోల కొద్దీ బంగారం, వెండి ఆభరణాలతో పాటు భారీగా నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ సొంత నివాసంలో రూ. 3.60 లక్షల నగదు లభించగా ఆయన బినామీ ఇంట్లో ఏకంగా రూ. 40 లక్షల నగదు లభ్యమైంది. మొత్తం రూ. 43.6 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు డీఎస్పీ ఇంట్లో దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులను అధికారులు సీజ్ చేశారు. వివిధ బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ. 19.91 లక్షల నగదు నిల్వలను గుర్తించి, ఆ అకౌంట్లను స్తంభింపజేశారు. శ్రీ రాఘవేంద్ర రాక్ సాండ్ మినరల్స్ అనే సంస్థలో డీఎస్పీ రూ. 75 లక్షల మేర పెట్టుబడి పెట్టినట్లు పత్రాలు లభ్యమయ్యాయి. ఆస్తులతో పాటు డీఎస్పీ నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 23 విదేశీ మద్యం బాటిళ్లను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్క రాష్ట్రంలోనూ భారీగా ఆస్తులు : ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న పత్రాల కూడబెట్టారు. వాటి అధికారిక విలువ కొన్ని కోట్లలో ఉండగా, మార్కెట్ విలువ వందల కోట్లకు పైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని లగ్జరీ వెస్సెల్లా మెడోస్?లో ఒక విల్లా, టెలికాం నగర్‌లో జీ ప్లస్?2 అంతస్తులతో పెంట్‌హౌస్ కూడిన ఒక ఇల్లు, టెలికాం నగర్‌లో ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో మరో ఐషోరామ ఫ్లాట్, తెల్లాపూర్‌లో రెండు ఫ్లాట్లు, మణికొండలో 500 గజాల విస్తీర్ణంలో ఉన్న జీ ప్లస్? 5 అంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్‌లో భారీ వాటా ఉన్నట్లు అధికారులు తెల్చారు. మణికొండ ప్రాంతంలోనే మరో 3,000 చదరపు అడుగుల కమర్షియల్? ప్లాట్ ఉన్నట్లు సోదాల్లో గుర్తించారు. ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ప్లాట్, పటాన్‌చెరులోనే మరో 200 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట్‌లో 1,000 గజాల ఖాళీ స్థలం, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి, వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట్‌లో 2 ఎకరాల వ్యవసాయ భూమి, వికారాబాద్ జిల్లా సీసీ కుంట మండలం ముచింతల గ్రామంలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి, కర్ణాటకలో ఒకచోట 6 ఎకరాలు, మరోచోట ఏకంగా 38 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లిలో 1 ఎకరం విలువైన భూమిని అధికారులు గుర్తించారు. అరెస్టు, రిమాండ్?కు తరలింపు : డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డి తన అధికార దుర్వినియోగానికి పాల్పడి పెద్ద ఎత్తున అక్రమాస్తులు కూడబెట్టినట్లు ప్రాథమిక విచారణలో ఏసీబీ అధికారులు తెల్చారు. ప్రస్తుతం దొరికిన ఆస్తుల పత్రాలను పరిశీలిస్తున్నామని ఆయనకు సంబంధించిన మరికొన్ని బినామీ అకౌంట్లు, లాకర్లు, ఇతర ప్రాంతాల్లోని ఆస్తులపై విచారణ ఇంకా కొనసాగుతోందని ఏసీబీ ప్రకటన ద్వారా వెల్లడించింది పోలీస్ శాఖలోనే డీఎస్పీ హోదాలో ఉంటూ, ఆదాయానికి మించి ఇంత భారీ స్థాయిలో అక్రమాస్తులు కూడబెట్టడం నగరంలో సంచలనంగా మారింది. డీఎస్పీ భీమ్ రెడ్డిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ పూర్తి అయిన తర్వాత న్యాయమూర్తి ముందు హాజరుపర్చి రిమాండ్? కు తరలించనున్నారు

# డకాయితీ కేసును చేదించిన చిలకలగూడ పోలీసులు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 02 (పీపుల్స్ న్యూస్) :**
డకాయితీ కేసును చిలకలగూడ పోలీసులు చేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వివరాల ప్రకారం....... జల్‌పల్లి కి చెందిన రోహిత్ పాల్ ఏ రోహిత్ (24 ), దేవేంద్ర కుమార్ జైస్వాల్ ఏ దేవేంద్ర (26 ), బూసగళ్ల పృథ్వీరాజ్ ఏ పృథ్వి (23 ), మహమ్మద్ సల్మాన్ (26), సాయి (ప్రధాన సూత్రధారి), అనిల్, వసీం ఖాన్ ఏ ఖాన్ సాబ్, యూనుస్, షోయబ్ , ఇతర సహచరులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారిని అరెస్ట్ చేయడానికి ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. వ్యవస్థీకృత ఆస్తి నేరస్తులు , నేర ముఠాలపై కొనసాగుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా, చిలకలగూడ పోలీసులు సంచలనాత్మకంగా జరిగిన ఒక పథకబద్ధమైన డకాయితీ కేసును ఛేదించి, అందులో పాల్గొన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు సంబంధించి చిలకలగూడ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.317/2026, సెక్షన్ 310(2) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. అరెస్టు చేసిన నిందితులను శ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, సికింద్రాబాద్ వారి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించింది. మిగిలిన పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. ఈ నెల 28న తెల్లవారుజామున ముసుగులు ధరించిన కొందరు వ్యక్తులు కత్తులతో భద్రతా సిబ్బందిని బెదిరించి, వారి మొబైల్ ఫోన్లను లాక్కొని, మెట్లపై




నిర్బంధించి, అనంతరం గ్యాస్ కట్టింగ్ యంత్రాలు మరియు గ్యాస్ సిలిండర్ల సహాయంతో పెంట్ హౌస్ తలుపులను పగులగొట్టి, కార్యాలయంలో నగదు కోసం వెతికి, క్యాష్ కౌంటర్‌లోని రూ. 27,500/-, అలాగే ఇద్దరు సెక్యూరిటీ గార్డుల వద్ద నుండి వరుసగా రూ. 1,500/- మరియు రూ. 1,000/- దోచుకుని పరారైనట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన వెంటనే చిలకలగూడ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీల పరిశీలన, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, క్షేత్రస్థాయి విచారణ, గూఢచారి సమాచార సేకరణ మరియు నిరంతర నిఘా ద్వారా నలుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. దర్యాప్తులో ఈ నేరం 10 నుండి 15 రోజుల ముందుగానే పథకబద్ధంగా రూపొందించబడినట్లు వెల్లడైంది. నిందితులు పలుమార్లు సమావేశమై లక్ష్య భవనంపై రెక్కీ నిర్వహించి, భవన నిర్మాణం, భద్రతా ఏర్పాట్లు, పెంట్ హౌస్ వివరాలను సేకరించి, కత్తులు, ముఖానికి ధరించే మాస్కులు, గ్యాస్ సిలిండర్లు, గ్యాస్ కట్టింగ్ పరికరాలు, మోటార్ సైకిళ్లు మరియు టాటా ఏస్ వాహనాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రతి ఒక్కరికి ప్రత్యేక బాధ్యతలు కేటాయించి నేరాన్ని అమలు చేసినట్లు తేలింది. ఈ కేసును వి. రామకృష్ణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఓ నూ, చిలకలగూడ పోలీస్ స్టేషన్, ఎల్. మధు బాబు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చిలకలగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎ. యాదగిరి, ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, చిలకలగూడ డివిజన్ వారి పర్యవేక్షణ , మార్గదర్శకత్వంలో విజయవంతంగా ఛేదించారు.

# ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా పోలీస్ స్టేషన్ల పరిధుల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలి








**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, జూలై 02 (పీపుల్స్ న్యూస్) :**
ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు (జీఓలు)కు అనుగుణంగా పోలీస్ స్టేషన్ల పరిధుల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్ ఆదేశించారు. గురువారం హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పోలీస్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా కమిషనరేట్ల పోలీస్ కమిషనర్లు పోలీస్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ, పరిధుల విభజన, పరిపాలనా అవసరాలు తదితర అంశాలపై తమ ప్రతిపాదనలను డీజీపీకి వివరించారు. భవిష్యత్ పట్టణ విస్తరణ, జనాభా పెరుగుదల, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికతో పోలీస్ స్టేషన్ల పరిధులను పునర్వ్యవస్థీకరించాలని తెలిపారు. ఈ ప్రక్రియలో సంబంధిత అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాల పోలీస్ స్టేషన్ పరిధుల నిర్ణయంపై ప్రత్యేక సూచనలు చేసిన డీజీపీ, పోలీస్ స్టేషన్ ల పరిధుల మార్పులు , చేర్పుల నిర్ణయం వల్ల ప్రజలకు, ప్రభుత్వ శాఖలకు, న్యాయవ్యవస్థకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల భౌగోళిక, పరిపాలనా ప్రత్యేకతలను ప్రతిబింబించే విధంగా పోలీస్ స్టేషన్లకు తగిన పేర్లు నిర్ణయించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రజాకేంద్రిత, సమర్థవంతమైన పోలీసింగ్ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ కావాలని డీజీపీ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, తో పాటు జాయింట్ కమిషనర్లు, ఇతర సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ గురైన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 02 (పీపుల్స్ న్యూస్) :** గత నెల 20వ తారీకున్న కిడ్నాప్ గురైన బాలుడిని తల్లిదండ్రులకు జీడిమెట్ల పోలీసులు, సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అప్పగించారు. వివరాల్లోకి వెళ్ళితే..... సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మూడు సంవత్సరాల బాబు నిఖిల్ కిడ్నాప్కు గురైనట్లు వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ కేసు నమోదు చేశారు. ఆ తర్వాత సీసీ కెమెరాల ఆధారంగా నేరస్తు కోసం విచారించిన క్రమంలో గురువారం షేక్ మహబూబ్ అలీ అనే వ్యక్తి ఆ భావం తీసుకొని పోలీస్ స్టేషన్ రావడం జరిగింది. అతని విచారించగా రెండోవాళ్ళ క్రితం నాకు ఈ బాబు దొరికాడు సికింద్రాబాద్ అని చెప్పాడు కానీ పూర్తిస్థాయిలో విచారిస్తే అతని 20వ తారీకు తీసుకోవడం జరిగింది. ఆ ఫొటోస్ ను ఆధారంగా చేసుకుని సికింద్రాబాద్ రైల్వే పోలీసులను సంప్రదించగా ఈ ఫోటో చూపిస్తే ఆ బాలుడు కిడ్నాప్ గురైన బాలుడు చెప్పడం కిడ్నాప్ అయినా బాలుడు తల్లిదండ్రులకు వీడియో కాల్ చేసి చూపియ్యగా వారు కూడా ఈ బాబు వాళ్ళ బాబాయ్ అని చెప్పడంతో ఆ బాబును గురువారం తల్లిదండ్రులకు అప్పగించారు. ఎవరైతే అనుమానించడంలో అతన్ని జీడిమెట్ల పోలీస్ కి సికింద్రాబాద్ రైల్వే పోలీస్ కి హ్యాండ్ ఓవర్ చేశారు. తదుపరి విచారణ తర్వాత చట్టరీత్యా వారిపై సికింద్రాబాద్ రైల్వే పోలీసులు చర్యలు తీసుకుంటారు

# అయోధ్య,కాశికి సూపర్ లగ్జరీ బస్సు

**రామగుండం,జూలై 2 :-**
గోదావరిఖని నుండి అయోధ్య, కాశి,గయాకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును జులై 15 బుదవారం మద్యాహ్నం గం॥01:00 కు బయలుదేరే ఈ బస్సు రాంటెక్,ప్రయాగరాజ్, అయోధ్య,కాశి,గయా,బుద్ధ గయా మరియు మైహర్ (శారదాదేవి శక్తిపీఠం) దర్శనం అనంతరం ఏడవ రోజు గోదావరిఖనికి చేరుకుంటుంది. ఈ యాత్రకు చార్జి ఒక్కరికి రూ॥ 7100/- బోజనం మరియు వసతి ఖర్చులు ప్రయాణికులు భరించాలని,మరిన్ని వివరాలకు 7013504982, 7382847596 గల నంబర్లకు ఫోన్ చేయగలరని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అయోధ్య,కాశికి సూపర్ లగ్జరీ బస్సు

**రామగుండం,జూలై 2 :-**
గోదావరిఖని నుండి అయోధ్య, కాశి,గయాకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును జులై 15 బుదవారం మద్యాహ్నం గం॥01:00 కు బయలుదేరే ఈ బస్సు రాంటెక్,ప్రయాగరాజ్, అయోధ్య,కాశి ,గయా,బుద్ధ గయా మరియు మైహర్ (శారదాదేవి శక్తిపీఠం) దర్శనం అనంతరం ఏడవ రోజు గోదావరిఖనికి చేరుకుంటుంది. ఈ యాత్రకు చార్జి ఒక్కరికి రూ॥ 7100/- బోజనం మరియు వసతి ఖర్చులు ప్రయాణికులు భరించాలని,మరిన్ని వివరాలకు 7013504982, 7382847596 గల నంబర్లకు ఫోన్ చేయగలరని డిపో మేనేజర్ సిహెచ్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు.

# ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తారు

**- తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు**









**మల్కాజ్ గిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూలై 02 (పీపుల్స్ న్యూస్) :** ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే విధులను మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తారని తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు అన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు డీసీపీ ట్రాఫిక్-×, మల్కాజిగిరి కె. రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గురువారం తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులు ఎండ, వర్షం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో గంటల తరబడి రోడ్లపై విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న నేపథ్యంలో, వారి ఆరోగ్య పరిరక్షణకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు హాజరై పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ట్రాఫిక్ పోలీసుల విధులు అత్యంత శారీరక శ్రమతో కూడుకున్నవన్నారు. ప్రతి పోలీసు ఉద్యోగి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా, ఈ వైద్య శిబిరంలో స్వచ్ఛందంగా సేవలందించిన వైద్యులను ఏసీపీ జి. శంకర్ రాజు ఘనంగా సన్మానించారు. శ్రీకర్ హాస్పిటల్, ఆర్టీసీ ఎక్స్ రోడ్స్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ భవాని, దామాయిగూడ రోడ్డులోని పద్మసాయి డెంటల్ క్లినిక్‌కు చెందిన డాక్టర్ దినేష్, డాక్టర్ శ్రేయ, అలాగే ఈసీఐఎల్‌లోని రెటినోవా ఫౌండేషన్ (ప్లానెట్ ఆప్టిక్స్)కు చెందిన కె. భరత్ కుమార్ లకు పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంక్షేమం కోసం అందించిన అమూల్యమైన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఆరోగ్య సలహాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొని నిస్వార్థంగా సేవలందించిన వైద్యులు, వైద్య బృందాలకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమర భేరీ సభను విజయవంతం చేయాలని ఉద్యమ కారులకు ఆహ్వానం



**రాజపేట జూలై: 02, :**
ఈ నెల 5వ తేదీ భువనగిరిలో జరిగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమరభేరి కార్యక్రమానికి రాజాపేట మండల తెలంగాణ ఉద్యమకారులను ఆహ్వానిస్తూ గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి చంద్రశేఖర్, పాకాల నరసింహులు రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రాజాపేట తెలంగాణ ఉద్యమకారుల మాజీ అధ్యక్షుడు మారోజు కుమారస్వామి మాజీ ఉపాధ్యక్షులు పెంట సత్యనారాయణ బెడిదే నర్సింహులు రాగిర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమర భేరీ ఈ విషయం దృష్టికి రానుందని, కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు హెల్త్ కార్డులు 250 గజాల జాగాను 25 వేల రూపాయల పెన్షన్ను ఇచ్చే విధంగా భువనగిరిలో జరిగే సమర భేరీ కార్యక్రమంలో ఉద్యోగం కారుల ప్రస్తావన మాట్లాడాలని కోరుతూ బొడ్డుపల్లి చంద్రశేఖర్ కు రాజాపేట తెలంగాణ ఉద్యమకారుల మాజీ అధ్యక్షుడు రోజు కుమారస్వామి మాజీ ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ లు వినతి పత్రం అందజేశారు.

# యాదగిరిగుట్ట ఇన్‌చార్జ్ ఏడీఏగా పద్మజ బాధ్యతల స్వీకరణ



**రాజాపేట, జూలై 2):** రాజాపేట మండల వ్యవసాయ అధికారిణి గా విధులు నిర్వహిస్తున్న పద్మజకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమె కు యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకురాలిగా (ఏడీఏ) బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఆమె యాదగిరిగుట్ట కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఏడీఏగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని పద్మజ తెలిపారు. రాజాపేట వ్యవసాయ అధికారిణిగా తన బాధ్యతలను కొనసాగిస్తూనే, యాదగిరిగుట్ట ఇన్‌చార్జ్ ఏడీఏగా కూడా విధులు నిర్వహించనున్నారు. పద్మజ నియామకంపై వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# మెడిసిన్ పేరుతో స్పీడ్‌పోస్ట్‌లో గంజాయి డోర్ డెలివరీ - 21 రాష్ట్రాల్లో భారీ నెట్‌వర్క్

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్, ప్రైవేట్ కొరియర్‌ల ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టయింది. హైదరాబాద్‌తో పాటు 21 రాష్ట్రాలకు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఝార్ఖండ్‌కు చెందిన కీలక నిందితుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేయగా, పరారీలో ఉన్న మరో నలుగురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. గంజాయి నెట్?వర్క్?ను ఛేదించిన పోలీసులు : దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న సిండికెట్ నెట్‌వర్క్‌ను హైదరాబాద్ పోలీసులు ఛేదించారు. ఔషధాల పేరుతో జార్ఖండ్ నుంచి స్పీడ్ పోస్ట్‌లో దేశంలోని 21 రాష్ట్రాలకు నిందితుడు గంజాయి పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. గుడి మల్కాపూర్ పోలీసుల సహాయంతో జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రా, రాహుల్‌ను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇద్దరు కొనుగోలదారులు అరెస్టు : స్పీడ్ పోస్ట్, ప్రైవేట్ కొరియర్‌లు, రైళ్లు, విమానాల ద్వారా గంజాయి రవాణా



చేశారని సీపీ సజ్జనార్ వెల్లడించారు. పార్సిల్‌లో మెడిసిన్ ఉందని చెప్పి పోస్టల్ అధికారులను నిందితులు ఏమార్చారని చెప్పారు. ఏడాదికి రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల టర్నోవర్ జరిగిందని సజ్జనార్ వివరించారు. మ్యాంగో ఫ్లవర్, స్టిక్ వంటి కోడ్ పదాలతో డ్రగ్స్ లావాదేవీలు నిర్వహించినట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఇద్దరు కొనుగోలుదారులను అరెస్ట్ చేసి 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. అనుమానాస్పద పార్సిళ్ల సమాచారాన్ని డయల్ 100 ద్వారా తెలపాలని సజ్జనార్ సూచించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న 22 మంది హెచ్?-న్యూ పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు. "దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ గ్యాంగ్ 21 రాష్ట్రాల్లో గంజాయిని డోర్ డెలివరీ కూడా చేస్తారు. ఔషధాల పేరుతో గంజాయి సరఫరా చేస్తున్నారు. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా గంజాయి ఆర్డర్లు తీసుకుంటారు. స్పీడ్ పోస్టు ద్వారా గంజాయి ఆర్డర్లు సరఫరా చేస్తున్నారు. ఏడాదికి రూ.4 కోట్ల గంజాయి వ్యాపారం చేశారు. ఈ గంజాయి గ్యాంగ్‌కు సత్యం మిశ్రా కింగ్‌పిన్. రాహుల్ అనే డాక్టర్ అసలు లేరు. జార్ఖండ్‌కు వెళ్లి నిందితులను అరెస్టు చేశాం"- సజ్జనార్, సీపీ

# పీడీఎస్ బియ్యం స్వాధీనం..

**- యువకుడిపై కేసు నమోదు..**

**రాజపేట, జూలై 2(**
రాజపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 40 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్ ) బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 1న సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు రాజపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ పి. ప్రభాకర్ నాయుడు ఉన్నతాధికారుల అనుమతితో సిబ్బందితో కలిసి రాజపేట మండలం పుట్టగూడెం గ్రామంలోని ఓ ఇంటిపై దాడి నిర్వహించారు. ఇంట్లో తనిఖీలు చేపట్టగా 80 పాలిథిన్ సంచుల్లో నిల్వ ఉంచిన సుమారు 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గుర్తించారు. బియ్యం నిల్వపై సరైన ఆధారాలు చూపించలేకపోవడంతో నిందితుడు భూక్య నితిన్ ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో గజ్వేల్‌కు శ్రీనివాస్ సూచనల మేరకు యాదగిరిగుట్ట మండలంలోని రేషన్ కార్డు దారుల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, కమిషన్ ప్రాతిపదికన అతనికి విక్రయిస్తున్నట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. గత నెల రోజులుగా కొనుగోలు చేసిన బియ్యాన్ని తన ఇంట్లో నిల్వ ఉంచినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. అనంతరం ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి, 80 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రాజపేట పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు- మోదీకి కాంగ్రెస్ లేఖ- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్



**అయోధ్య:** రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరో పణలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణు గోపాల్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ విరాళాల చోరీని ఆయన 'చం దా చోరీ మెగా స్కాండల్'గా అభివర్ణించారు. ఈ ఘటనపై తక్షణమే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భక్తులు అయోధ్య రామయ్యకు సమర్పించిన వందలాది కోట్ల రూపాయల విరాళాలు చోరీ కావడాన్ని భారీ మోసంగా పేర్కొన్నారు. ఇది హిందూ విశ్వాసానికి, మతానికి, జీవన విధానానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణించారు. విరాళాల చోరీపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి : కేసీ వేణుగోపాల్ డిమాండ్"శ్రీరాముడుని హిందువులు పూజిస్తారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై వచ్చిన ఆరోపణపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. అలాంటి చోరీ ఆరోపణలను మరుగున పడేయడానికి అనుమతించడం రామయ్య భక్తులకు తీవ్రమైన అన్యాయం చేయడమే అవుతుంది. అయోధ్యలోని రామ మందిరంలో జరిగిన భారీ ఆర్థిక మోసం, దొంగతనం, విరాళాల దుర్వినియోగం వంటి దిగ్భ్రాంతికమైన విషయాలు వెలుగులోకి రావడం పట్ల లక్షలాది మంది భారతీయులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని తెలియజేయడానికే నేను మీకు (మోదీనుద్దేశించి) ఈ లేఖ రాస్తున్నాను. శ్రీరాముడిపై ఉన్న ప్రగాఢ విశ్వాసం, భక్తితో తమ కష్టార్జితాన్ని, జీవిత పొదుపును వెచ్చించి సమర్పించిన సామాన్య పౌరుల కానుకలను సిగ్గులేకుండా కొందరు దోచుకున్నారు. లక్షలాది మంది పవిత్రంగా భావించే రామ మందిరం పవిత్రతనే దెబ్బతీశారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కళ్ల ముందే అత్యంత వ్యవస్థీకృతమైన ఒక ముఠా పనిచేస్తోందని కొనసాగుతున్న ప్రాథమిక విచారణలో వెల్లడైంది. " అని ప్రధాని మోదీకి రాసిన లేఖలో కేసీ వేణుగోపాల్ తెలిపారు.' సీసీటీవీ ఫుటేజీని చెరిపేశారు'కానుకల లెక్కింపు సిబ్బంది సాధారణ నిఘాను తప్పించుకుని ప్రతిరోజూ పెద్ద మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలను దోచుకున్నారని కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. మరోవైపు ఈ నేరపూరిత కార్యకలాపాల ఆనవాళ్లను చెరిపివేయడానికి 7 నుంచి 8 నెలల కీలకమైన సీసీటీవీ ఫుటేజీని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఈ దోపిడీ కేవలం కొందరు అవినీతి ఉద్యోగుల పని కాదని, పైఅధికారుల కుమ్మక్కుతో నడిపిన కుట్రని స్పష్టంగా అర్థమవుత ఓోందన్నారు. అదే సమయంలో విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఫిర్యాదులను విస్మరించడం, ఉద్దేశపూర్వకంగా అణచివేయడం జరిగిందని మండిపడ్డారు. 2020-21లోనే లెక్కల్లో చూపని బంగదుర్వినియోగానికి సంబంధించిన ఫిర్యాదులను ాారు, వెండి ఆభరణాలను అక్రమంగా తరలిస్తున్నారని హెచ్చరించిన ట్రస్ట్ మాజీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ మాటలను లెక్కజేయకుండా ఆయన్ను విధుల నుంచి తొలగించారని అన్నారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై జూన్ 13న ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, ఆ తర్వాత జూన్ 25న నమోదైన ఎఫ్ఐఆర్ కేవలం కంటితుడుపు చర్యగానే కనిపిస్తున్నాయని ఆరోపించారు. చిన్న చేపలనే అరెస్ట్ చేశారు : కేసీ వేణుగోపాల్"అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసులో ఇప్పటివరకు కేవలం డ్రైవర్లు, క్లర్కులు, అవుట్ సోర్సింగ్ క్యాషియర్ల వంటి చిన్న చేపలను మాత్రమే పట్టుకున్నారు. కానీ ఈ బహిరంగ దోపిడీకి సహకరించిన వ్యవస్థాగత మద్దతు, బాధ్యులైన ఉన్నతాధికారుల వ్యవస్థ మాత్రం అలాగే ఉండిపోయింది. అపారమైన రాజకీయ, వ్యవస్థాగత ప్రభావం కలిగిన వ్యక్తులపై దర్యాప్తు చేయడానికి యూపీ ప్రభుత్వం నియమించిన సిట్‌కి తగిన సామర్థ్యం గానీ, వ్యవస్థాగత స్వతంత్రత గానీ లేవు. కోట్లాది రూపాయల ఈ నిధుల దుర్వినియోగానికి సూత్రధారులుగా ఉన్న పెద్ద చేపలను కాపాడుతూనే, మిగిలిన ఆధారాలను కూడా తుడిచిపెట్టేందుకు సిట్ దర్యాప్తును వాడుకుంటున్నారనే ఆందోళన పెరుగుతోంది. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అనేది 2020లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ప్రజా ట్రస్ట్. కాబట్టి విరాళాల కుంభకోణంలో అత్యున్నత స్థాయి జవాబుదారీతనం అవసరం. అయోధ్య విరాళాలను భద్రంగా ఉంచడం, శ్రీరాముని పేరిట స్థాపించిన సంస్థ పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వ చిత్తశుద్ధి, సామర్థ్యంపై 140 కోట్ల మంది భారతీయులకు ఉన్న నమ్మకాన్ని పునరుద్ధరించడం ప్రభుత్వం, ప్రభుత్వాధినేతగా మీ (మోదీనుద్దేశించి) నైతిక బాధ్యత. అందువల్ల సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విరాళాల చోరీ కేసుపై ఒక ఉన్నత స్థాయి స్వతంత్ర సంస్థ ద్వారా నిష్పక్షపాతమైన దర్యాప్తు జరగాలి" అని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు.

## సీనియర్ నేత మనీశ్ తివారీని పక్కన పెట్టిన కాంగ్రెస్!



**పంజాబ్:** చ్చే ఏడాది ఎన్నికలకు సిద్ధం అవుతున్న పంజాబ్ కాంగ్రెస్ ఈ దిశగా కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల కమిటీల బాధ్యతలను పలువురు నేతలకు అప్పగించింది. అయితే, సీనియర్ నేత, ఎంపీ మనీశ్ తివారీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వకపోవడం రాష్ట్రంలో చర్చకు దారి తీసింది. ఈ విషయంపై మనీశ్ తివారీ ఎక్స్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. 'అసలు నైపుణ్యాలు ఉండటమే ఒక పెద్ద తప్పు లాగా ఉంది. జనాల అభద్రతా భావాలను తొలగించే మార్గం నాకు తెలిసుంటే బాగుండేది. కాంగ్రెస్ నాకు గత 45 ఏళ్లల్లో ఎన్నో అవకాశాలు ఇచ్చింది. నేనూ నా జీవితాన్ని పార్టీకి అంకితం చేశాను. కానీ జీవితంలో ఏది రాసిపెట్టి ఉందో అదే జరుగుతుంది' అని ఆయన ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. అయితే, మనీశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న చండీగఢ్ రాష్ట్రం పరిధిలోకి రాకపోవడంతో ఆయనకు ఎన్నికల బృందంలో చోటు దక్కలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో లూథియానా, ఆనంద్‌పూర్ లోక్‌సభ స్థానాలకు ప్రాతినిధ్యం వహించారు. ఇక గురువారం కాంగ్రెస్ పలు ఎన్నికల కమిటీలకు ఛైర్‌పర్సన్‌లను ప్రకటించింది. ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్స్‌ను కూడా నియమించింది. తివారీకి మాత్రం ఎలాంటి ఎన్నికల బాధ్యతలు దక్కలేదు. ఇక, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా అమరీందర్ సింగ్‌ను కొనసాగించడంపై చరణజీత్ సింగ్ ఛన్నీ వంటి సీనియర్ నేతలు పలువురు అసంతృప్తితో ఉన్నట్టు కూడా తెలుస్తోంది. ఈసారి ఎన్నికల ప్రచార కమిటీకి చరణ్‌జీత్ సింగ్ ఛన్నీ నేతృత్వం వహిస్తున్నారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ కోఆర్డినేషన్ కమిటీకి విజయ్ ఇందర్ సింఘ్లా నాయకత్వం వహిస్తున్నారు.


## మొదలైన అమర్‌నాథ్ యాత్ర.. తొలి బృందానికి చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం!





**రాంబన్ (జమ్మూ కశ్మీర్) జూలై 2:** హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. తకుముందు, జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ వార్షిక యాత్ర కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులను స్వాగతించిన వారిలో డీఐజీ సర్గాన్ శుక్లా, రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ట్రాఫిక్ ఎస్ఎస్పీ రాజా ఆదిల్ హమీద్ సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తర్వాత, భక్తులు బస చేసే మొదటి ప్రధాన కేంద్రం చందర్‌కోట్. పవిత్ర యాత్ర సాఫీగా, సురక్షితంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చందర్‌కోట్ లంగర్ సైట్ వద్ద భక్తులకు అవసరమైన వసతులు, భోజన సదుపాయాలను సిద్ధం చేశారు. పోలీస్, ఆర్మీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (), ట్రాఫిక్ పోలీస్, ఆరోగ్య శాఖ, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో, దాదాపు 3,880 మీటర్ల ఎత్తులో సహజసిద్ధంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. దేశంలోనే అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఇది ఒకటి. ఈ ఏడాది 57 రోజుల పాటు సాగే ఈ వార్షిక యాత్ర జూలై 3వ తేదీ నుంచి ంగా రెండు మార్గాల్లో ప్రారంభం కానుంది.

## 'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి'- భారత్- జపాన్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీ



**'న్యూ ఢిల్లీ :** పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, జపాన్ దేశాలు రక్షణ రంగంలో మొట్టమొదటి సారిగా ఒక ఉమ్మడి ప్రాజెక్టుపై చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆయన తెలిపారు. దీనితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతికతలో సరికొత్త భాగస్వామ్యం కోసం ఇరు దేశాల ఒక ఉమ్మడి విజన్‌ను ఆవిష్కరించాయని చెప్పారు. దిల్లీలో జరిగిన భారత్-జపాన్ 16వ వార్షిక సదస్సులో జపాన్ ప్రధాని సనాయె తకాయిచితో కలిసి ప్రధాని మోదీ ఈ కీలక ప్రకటనలు చేశారు. జపాన్? నాయకురాలు తన 'చెల్లెలు' అని మోదీ సంబోధించారు."భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం భారత్‌కు విచ్చేసిన నా చెల్లెలు, జపాన్? ప్రధాని సనాయె తకాయిచికి స్వాగతం పలుకుతున్నా. ఆమె జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధాని, అలాగే దూరదృష్టి కలిగిన, ప్రజాదరణ పొందిన నాయకురాలు. ఆమె జపాన్‌లోని నారా ప్రిఫెక్చర్‌కు చెందినవారు. ఆ ప్రాంతం భారత్?, జపాన్ మధ్య ఉన్న ఉమ్మడి బౌద్ధ వారసత్వానికి ఒక కీలక కేంద్రంగా ఉంది. కొద్ది రోజుల క్రితం జరిగిన +7 శిఖరాగ్ర సమావేశంలో, ప్రపంచ సంక్షోభ సమయంలో పరస్పర విశ్వాసమే మన అత్యంత విలువైన వ్యూహాత్మక ఆస్తి అని నేను చెప్పాను. గత కొన్ని దశాబ్దాలుగా, ఆటోమొబైల్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాల్లో భారత్?కు సహకారం అందించడంలో జపాన్ కీలక పాత్ర పోషిస్తోంది. నేడు, ప్రధాని పర్యటనతో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలో మేం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం."- ప్రధాని నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రిఇరుదేశా భాగస్వామ్యం మరింత బలోపేతంభారత్-జపాన్ దేశాల మధ్య పెట్టుబడి భాగస్వామ్యం క్రమంగా బలపడుతోందని మోదీ పేర్కొన్నారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు 120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా జపాన్ పెట్టుబడులు భారతదేశానికి రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీల మధ్య కుదిరిన ఒప్పందం, మూలధనం, పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, బయోటెక్నాలజీ రంగాల్లో కుదిరిన ఒప్పందాల ద్వారా, ప్రపంచ ఆరోగ్య భద్రతకు కూడా దోహదం చేస్తాయని తెలిపారు. తమ టార్గెట్,? జపాన్ నుంచి భారత్?కు 10 ట్రిలియన్?ల పెట్టుబడులను ఆకర్షించడం, రానున్న దశాబ్ద కాలంలో దేశంలో పనిచేస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమేనని స్పష్టం చేశారు. ఇక, దేశంలో నిరంతరంగా జరుగుతున్న సంస్కరణలు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరిచాయని, ఈ అవకాశాన్ని జపాన్ కంపెనీలు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని మోదీ అభిప్రాయపడ్డారు.'ఇంధన భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకున్నాం'మరోవైపు, ఆర్థిక భద్రత కోసం ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు మోదీ పేర్కొన్నారు. "ఆర్థిక భద్రత కోసం మేమిప్పుడు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశాం. దీని ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో సరఫరా గొలుసు స్థితిస్థాపకతను బలోపేతం చేస్తాం. అలాగే, నేటి అనిశ్చిత యుగంలో, ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యతను భారత్, జపాన్ దేశాలు పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీనిపై కూడా మేం కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దేశం అంతటా 1000 బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ప్లాంట్లను స్థాపించడంలో భారత్- జపాన్ బయోగ్యాస్ చొరవ మాకు సహాయపడుతుంది. ఇది మా 'గోబర్ధన్' చొరవను మరింత బలోపేతం చేస్తుంది. గ్రామాల్లో సుస్థిరత, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త ఊపునిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ ధృతరాష్ట్రుడిలా ఉండిపోయారు- అరెస్టయిన వారు పావులు మాత్రమే : కేజ్రీవాల్



**న్యూ ఢిల్లీ :** అయోధ్య ఆలయ విరాళాల దుర్వినియోగం కేసు రాజకీయంగా మరింత వేడెక్కింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంలో ప్రధాని ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారని, మొత్తం పరిణామాలను చూస్తే కేసును అణిచి వేసేందుకు అన్ని ప్రయత్నాలు జరిగా యని ఆరోపించారు. ఈ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది అసలు నిందితులు కాదని, వారు కేవలం 'పావులు' మాత్రమేనని ఆరోపించారు. అసలు బాధ్యులను కాపాడుతున్నది ఎవరని ప్రశ్నిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ కేసులో రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌తో పాటు మరో ఇద్దరు ట్రస్ట్ కీలక సభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ ఫైజాబాద్ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు గురువారం అయోధ్యలో నిరసన చేపట్టారు.'ప్రధాని అన్నీ తెలుసు'గురువారం మీడియాతో మాట్లాడిన కేజ్రీవాల్, రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, ట్రస్ట్‌లో ప్రధా నికి సన్నిహితులుగా భావించే వ్యక్తులు ఉన్నారని అన్నారు. ఇంతటి వివాదం జరుగుతున్నా ప్రధానికి తెలియదని చెప్పడం నమ్మశక్యం కాదని విమర్శించారు. ఈ కేసులో అరెస్టయిన వారు అసలు నిందితులు కాదని, ఈ కేసులో అరెస్టయిన వారు అసలు నిందితులు కాదని, ప్రభావశీల వ్యక్తులను కాపాడేందుకు వారిని మాత్రమే బలిపశువులుగా చేశారని ఆరోపించారు. ఎవరిని కాపాడుతున్నారు? ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూ కొనుగోళ్లలో అవకతవకల ఆరోపణరామాలయ ట్రస్ట్ భూ కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగాయని కేజ్రీవాల్ ఆరోపించారు. రూ.2 కోట్ల విలువైన భూమిని మధ్యవర్తుల ద్వారా కొద్ది నిమిషాల్లోనే ట్రస్ట్‌కు రూ.18 కోట్లకు విక్రయించారని, అలాగే రూ.9 కోట్ల విలువైన మరో భూమిని రూ.55 కోట్లకు కొనుగోలు చేశారని చెప్పారు. మొత్తంగా రూ.14 కోట్ల విలువైన భూమిని రూ.95 కోట్లకు కొనుగోలు చేసినట్లు ఆరోపించారు. ఈ లావాదేవీలకు సంబంధించిన పత్రాలు బహిరంగంగానే అందుబాటులో ఉన్నాయని, అలాంటప్పుడు ప్రధానికి ఈ విషయం తెలియకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. విరాళాల లెక్కింపులో జరిగిన అక్రమాలపై నిఘా సంస్థలు పలుమార్లు సమాచారం ఇచ్చినా ప్రధాని స్పందించలేదని ఆరోపించారు. ఆలయంలో జరిగిన ఘటనలు సీసీటీవీ కెమెరాల్లో పలుమార్లు నమోదయ్యాయని, అనంతరం నెలల తరబడి ఉన్న సీసీటీవీ ఫుటేజీ తొలగించబడిందని కూడా పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ)ని ఏర్పాటు చేశారని ఆరోపించారు. యోగి ప్రభుత్వంపైనా విమర్శలుఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పైనా కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. తాను బుల్డోజర్ బాబాగా చెప్పుకునే ముఖ్యమంత్రి ఈ కేసులో మాత్రం ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌ను రక్షిస్తున్నారని, ఆయన మాట్లాడితే పెద్ద పేర్లు బయటకు వస్తాయనే భయమే దీనికి కారణమని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తతరామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో కీలక సభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ ఫైజాబాద్ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు గురువారం అయోధ్యలో నిరసన చేపట్టారు. కోర్టు ప్రాంగణం నుంచి శ్రీరామ జన్మభూమి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని ట్రస్ట్ అధికారులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నినాదాలు చేశారు. భారీగా తరలివచ్చిన న్యాయవాదులను నియంత్రించడంలో పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తోపులాటలో కొందరు న్యాయవాదులకు స్వల్ప గాయాలైనట్లు వారు ఆరోపించారు. అనంతరం పలువురు న్యాయవాదులు పోలీస్ స్టేషన్‌లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కార్యాలయంలోకి వెళ్లి వెంటనే కేసు నమోదు చేయాలని పట్టుబట్టారు. ఫిర్యాదును పరిశీలించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసులు ఆలస్యం చేస్తే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఫైజాబాద్ బార్ అసోసియేషన్ హెచ్చరించింది. అయితే ఈ తాజా ఫిర్యాదుపై పోలీసులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

## చర్చలు సానుకూలంగా సాగుతున్నాయి




**అమెరికా:** ఇరాన్ మధ్య అణు కార్యక్రమానికి సంబంధించిన దౌత్య చర్చలు సానుకూలంగా సాగుతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఖతార్ రాజధాని దోహాలో ఇరు దేశాల ప్రతినిధుల మధ్య జరిగిన పరోక్ష చర్చలు ఫలవంతంగా సాగినట్లు ఖతార్ వెల్లడించింది. ఇప్పటికే కుదిరిన అవగాహన ఒప్పందంలోని అంశాల అమలుపై పురోగతి కనిపించిందని, తదుపరి విడత చర్చలు కూడా కొనసాగనున్నాయని తెలిపింది .అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ చర్చలపై ఆశావహ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, ఇరాన్ ప్రస్తుతం చాలా మంచి అవగాహనతో ముందుకు వెళ్తున్నాయని, అణు కార్యక్రమంపై ఒప్పందానికి చేరుకునే అవకాశాలు బలంగా ఉన్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య విభేదాలు తగ్గుతున్నాయని, హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రత, కాల్పుల విరమణ కొనసాగింపు వంటి అంశాలపైనా చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. మరోకవైపు, తుది అణు ఒప్పందంపై ఇప్పటికీ స్పష్టమైన పురోగతి లేదని వార్తలు వస్తున్నాయి (×తీఖుఅ చీబఎశ్రీఖుతీ ఐఖుశ్రీ). తాజా దోహా సమావేశాల్లో ప్రధానంగా హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రత, ఇరాన్ నిధుల విడుదల వంటి అంశాలే చర్చకు వచ్చాయని తెలుస్తోంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల అనంతరం తదుపరి విడత చర్చలు జరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# తెలంగాణలో సవాళ్ల రాజకీయాలు !

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సవాళ్లు ప్రతిసవాళ్లతో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార పార్టీని ఎండగట్టడమే పనిగా బిఆర్ఎస్ పనిచేస్తోంది. విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా ఈ మధ్య సిఎం రేవంత్ కూడా ఘాటుగానే దాడి చేస్తున్నారు. ఎపిలో కూడా దాదాపు ఇదే తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్ పార్టీని గొడ్డలి పార్టీ అంటూ అధికార టిడిపి దుమ్మెత్తి పోస్తోంది. జగన్ కూడా ఎపిలో చట్టాలకు విలువ లేకుండా పోయిందని అంటున్నారు. మొత్తంగా అభివృద్ధి, ప్రజల అవసరాలు పక్కకు పోయాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. తమ రాజకీయం కోసం రాష్ట్ర అభివృద్ధిని, పాలనను పక్కన పెట్టారు. ఇకపోతే తెలంగాణలో అంతకుమించి అన్నట్లుగా సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పుడే ఎన్నికలు లేవు. మరో రెండేళ్ల సమయం ఉంది. అయినా అప్పుడే ఎన్నికల వేడి పుట్టించేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీది రెండున్నరేండ్ల చెత్త పాలన అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావులు విమర్శలు గుప్పిస్తున్నారు. బిఆర్ఎస్ అప్పులు చేసి, రాష్ట్రాన్ని ఆగం చేసిందని సిఎం రేవంత్ సహా మంత్రులు అడపాదడపా విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల పై లెక్కలతో పక్కాగా వివరిస్తామని ప్రతిగా బిఆర్ఎస్ నేతలు సవాళ్లు విసరుతున్నారు. అసెంబ్లీ లేకపోతే వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరఫున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. మీ పాలనావైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని కెటిఆర్ చాలెంజ్ చేశారు.కాగా,కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. మీదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఇలా రోజుకో సవాల్, ప్రతి సవాల్‌లో రాజకీయాలు నడుస్తున్నాయి. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు హాట్‌హాట్‌గా సాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు అడపాదడపా బిజెపి, బిఆర్ఎస్‌లను లక్ష్యంగా నేరుగా విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నా, అప్పుడే ఎలక్షన్ మూడ్ వచ్చేస్తున్నట్టు కనిపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు అదే తరహా ప్లానింగ్‌లో ఉన్నాయి.

అందునా అధికారంలో ఉన్నాం కాబట్టి ఎక్కడా తగ్గకూడదన్న ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో, ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో కనిపిస్తోంది. రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టేందుకు అవసరమైన ఎత్తుగడలకు ఆయన పదును పెడుతున్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే మళ్లీ కాంగ్రెస్ సర్కార్ వస్తుందని, తానే సిఎంనని పదేపదే ప్రకటిస్తున్నారు. ఇదంతాఒక ఎత్తయితే విపక్ష బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బకొట్టడంతో పాటు, బలంగా లేని చోట కాంగ్రెస్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారని తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ ఎక్కడైతే బలంగా లేదో అక్కడి నుంచే కార్యాచరణ మొదలు పెట్టాలని రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టడానికి అక్కడి నుంచే యుద్ధం ప్రారంభించాలని సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో




దీనికి సంబంధించిన చర్చలు గట్టిగానే నడుస్తున్నాయి. వచ్చే డిసెంబర్ నుంచి తన పొలిటికల్ స్కెచ్‌ని అమలు చేసే పనిలో ముఖ్యమంత్రి ఉన్నట్టు తెలుస్తోంది.

అందుకు ఇప్పటినుంచి గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టినట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్‌ని రెండోసారి అధికారంలోకి తీసుకొస్తానని ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా పొలిటికల్ గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో ఉన్నారన్నది పొలిటికల్ టాక్. డిసెంబర్ తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే ఉండాలని రేవంత్ డిసైడ్ అయినట్టు కనపడు తోంది. అందుకోసం ప్రధానంగా ఉత్తర తెలంగాణ మీద ఫోకస్ పెట్టబోతున్నారట. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. గత ఎన్నికల్లో ఆ విషయం నిరూపితమైంది కూడా. కానీ, ఉత్తర తెలంగాణలో బీజేపీ బలపడుతున్నందున ఇక అక్కడ ఫోకస్ చేయాలన్నది సీఎం ప్లాన్‌గా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ నుండి తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేసే పనిలో భాగంగా బస్సు యాత్ర లేదంటే పాదయాత్ర చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వ పథకాల అమలు, రాజకీయ ఎత్తుగడల్ని అక్కడి నుంచే అమలు చేయాలని భావిస్తున్నారని సమాచారం. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్, బీజేపీల కట్టడిని అక్కడి నుంచే మొదలుపెట్టాలనుకుంటున్నట్లు అర్థం అవుతోంది. . ఓట్ బ్యాంకును పెంచుకోవడంతో పాటు,తన రెండున్నరేళ్ళ పాలన, గత బీఆర్ఎస్ పాలనపై చర్చకు పెట్టడంతో పాటు కేంద్రంలోని బీజేపీ తీరు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా ప్రజలు మాట్లాడుకునేలా చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించారు రేవంత్‌రెడ్డి. అది ఎలా ఉన్నా విపక్ష పార్టీలకు చెక్ పెట్టే లక్ష్యంతో ఏకంగా రెండు పార్టీలపై దాడిని ముమ్మరం చేశారు. దీంతో తెలంగాణలో రాజకీయం వేడెక్కింది.

# యూజర్‌నేమ్ ఫీచర్ ఇంకా అందుబాటులోకి తీసుకురాలేదు

**దశలవారీగా తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాం**

**యూజర్ నేమ్ ఉన్నా ఫోన్ నంబర్ తప్పనిసరి**

**కేంద్రం అభ్యంతరాలకు వాట్సాప్ సమాధానం**

**న్యూఢిల్లీ,జూలై2:** వాట్సాప్‌లో ప్రవేశపెట్టబోతున్న యూజర్‌నేమ్ ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేసిన ఆందోళనల నేపథ్యంలో మెటా సంస్థకు చెందిన వాట్సాప్ కీలక వివరణ ఇచ్చింది. ప్రస్తుతం యూజర్‌నేమ్ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురాలేదని, వినియోగదారులు తమకు నచ్చిన యూజర్ నేమ్‌ను ముందస్తుగా రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని స్పష్టం చేసింది. ఈ ఫీచర్‌ను ఈ ఏడాది చివర్లో దశలవారీగా అమలు చేస్తామని వెల్లడించింది. యూజర్‌నేమ్ ఫీచర్‌తో వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను వెల్లడించకుండా కొత్త వ్యక్తులు, గ్రూపులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ ఫీచర్‌తో గోప్యత, భద్రత, నకిలీ ఖాతాలు, మోసాలు వంటి అంశాలపై వస్తున్న సందేహాలకు ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చింది. యూజర్‌నేమ్‌ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సృష్టించాల్సిన అవసరం లేదని వాట్సాప్ తెలిపింది. ఇది పూర్తిగా వారి ఇష్టమని పేర్కొంది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఇప్పటికే ఉన్న యూజర్‌నేమ్‌లు ఆయా ఖాతాదారుల కోసం రిజర్వ్ చేయబడతాయని వాట్సాప్ తెలిపింది. అలాగే ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా వెరిఫైడ్ ఖాతాలకు సంబంధించిన పేర్లు, వాటి వేరియేషన్లు కూడా దుర్వినియోగానికి గురి కాకుండా రక్షిస్తామని పేర్కొంది. ఒకవేళ సాధారణ పేరు



ఇప్పటికే మరొకరు తీసుకున్నట్లయితే, ప్రత్యామ్నాయ యూజర్‌నేమ్‌లను సూచించే జనరేటర్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపింది. తన యూజర్‌నేమ్‌కు దగ్గరగా మరో వ్యక్తి పేరు సృష్టించి మోసాలకు పాల్పడితే ఎలా అనే ప్రశ్నకు వాట్సాప్ స్పందించింది. యూజర్‌నేమ్‌లను సెర్చ్ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేసింది. యూజర్‌నేమ్ ఆధారంగా సందేశాలు పంపే ఫీచర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత, కొత్త వ్యక్తి నుంచి మెసేజ్ వస్తే అతని దేశం, ఖాతా వివరాలు, భద్రతా హెచ్చరికలు చూపిస్తామని తెలిపింది. ఇప్పటికే ఉన్న బ్లాక్, రిపోర్ట్ వంటి భద్రతా చర్యలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొంది.యూజర్‌నేమ్‌తో పాటు 'యూజర్‌నేమ్ కీ' అనే అదనపు భద్రతా వ్యవస్థను కూడా ప్రవేశపెడుతున్నట్లు వాట్సాప్ వెల్లడించింది. దీన్ని యాక్టివేట్ చేసుకుంటే, అవతలి వ్యక్తికి యూజర్‌నేమ్‌తో పాటు కీ కూడా తెలిసి ఉండాల్సి ఉంటుంది. అవసరమైతే ఈ కీని ఎప్పుడైనా మార్చుకునే అవకాశం ఉంటుందని తెలిపింది.ఫేస్‌బుక్ లేదా ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న అదే యూజర్‌నేమ్‌ను వాట్సాప్‌లో కూడా ఉపయోగించాలనుకునే వారు ముందుగా ఆ ఖాతాలను లింక్ చేసి యాజమాన్యాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం కావాలంటే ఆ ఖాతాలను అన్‌లింక్ చేసుకునే అవకాశం కూడా ఉంటుందని వెల్లడించింది.యూజర్‌నేమ్ ఫీచర్ అమలుతో నకిలీ గుర్తింపులు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆర్థిక మోసాలు పెరిగే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వ అధికారులు, ఆర్థిక సంస్థలు, ప్రజాప్రతినిధుల పేర్లతో పోలిన యూజర్‌నేమ్‌లను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని పేర్కొంటూ ప్రభుత్వంతో సంప్రదింపులు పూర్తయ్యే వరకు ఈ ఫీచర్‌ను అమలు చేయొద్దని వాట్సాప్‌ను ఆదేశించింది. అలాగే ఫీచర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, భద్రతా చర్యలపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని నోటీసు జారీ చేసింది. దీనిపై స్పందించిన వాట్సాప్ ప్రతినిధి ప్రస్తుతం యూజర్‌నేమ్‌లను రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని, యూజర్‌నేమ్ ఆధారంగా మెసేజింగ్ సేవ ఇంకా ప్రారంభం కాలేదని స్పష్టం చేశారు. ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా వెర్గి÷డ్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్‌లను వారి అసలు యజమానుల కోసమే రిజర్వ్ చేసినట్లు తెలిపారు. అలాగే యూజర్‌నేమ్‌ను కచ్చితంగా తెలుసుకోవాల్సిన విధానం, యూజర్‌నేమ్ కీ, అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు, మోసాల నివారణ వంటి పలు భద్రతా చర్యలను అమలు చేస్తున్నట్లు వివరించారు. వాట్సాప్‌ను ఉపయోగించడానికి మొబైల్ నంబర్ తప్పనిసరిగా కొనసాగుతుందని కూడా స్పష్టం చేశారు.

# జన్మతః పిల్లల పౌరసత్వం కేసు

**• సుప్రీం తీర్పుతో ఊరట చెందిన ఎన్నారైలు**



**న్యూయార్క్,జూలై2:** విదేశీ వలసదారుల పిల్లల పౌరసత్వాన్ని పరిరక్షిస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై భారతీయ అమెరికన్ల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విదేశీయుల పిల్లలకు పౌరసత్వం నిరాకరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలు కలిగిన వారి పిల్లలు అమెరికాలో జన్మిస్తే.. వారిని అమెరికన్లుగానే పరిగణించాలని కోర్టు తీర్పునిచ్చింది. దీనిపై ఇండో అమెరికన్లు హర్షం చేస్తున్నారు. ఈ తీర్పు అమెరికాలోని వలస కుటుంబాలకు గొప్ప భరోసా కల్పించిందంటున్నారు. ట్రంప్ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో ప్రత్యక్షంగా ప్రభావితం అయ్యేది భారత్, దక్షిణాసియా వలస కుటుంబాలేనన్నారు. అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన ఈ తీర్పు 'చరిత్రాత్మక విజయం' అని పలువురు ఎన్నారైలు అభివర్ణించారు. దాదాపు 52 లక్షల మంది ఇండో అమెరికన్లలో 12 లక్షల మందికి పైగా ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని ఎఫ్ఐఐడీఎస్ అధ్యక్షుడు ఖండేరావ్ కంద్ తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం 6 నుంచి 7 లక్షల మంది హెచ్1బీ వీసాదారులు ఉన్నట్లు తాజా అంచనాలు పేర్కొంటున్నాయి. వారిలో 70 శాతానికి పైగా భారతీయులే ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో హెచ్1బీ వీసాదారులకు ఊరట లభించనుంది.

# అగ్రరాజ్యంలో చీకటి కోణం

**• రహస్యంగా 16మంది చిన్నారుల నిర్బంధం • ఓ కేసు కోసం వెళ్లిన పోలీసులకు కనపడ్డ దృశ్యం**


**న్యూయార్క్,జూలై2:** అగ్రరాజ్యం అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. 16 మంది చిన్నారులను ఏళ్ల తరబడి ఓ పాడుబడిన ఇంట్లో బంధించి ఉంచిన విషయం తాజాగా బయటపడింది. మరో కేసు దర్యాప్తు నిమిత్తం పోలీసులు ఆ ఇంటికి వెళ్లగా అక్కడ కనిపించిన దృశ్యాలు వారిని దిగ్భ్రాం÷-రతికి గురి చేశాయి. అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను వెంటనే రక్షించిన పోలీసులు, వారిని బంధించిన నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఒహాయో రాష్ట్రంలోని హామ్డెన్‌లో రైల్వే ట్రాక్ పక్కన దట్టమైన చెట్లు, పొదల మధ్య ఉన్న ఓ ఇంటికి పోలీసులు సెర్చ్ వారెంట్‌తో వెళ్లారు. అక్కడ 16 మంది చిన్నారులను వారి తల్లిదండ్రులు, తాతా అమ్మమ్మలు బంధించి ఉంచినట్లు గుర్తించారు. గత నాలుగేళ్లుగా వారు అమానవీయ పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. బాధిత చిన్నారులను 12 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పు గల ఒకే గదిలో ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చిన్నారుల వయస్సు 18 నెలల నుంచి 18 సంవత్సరాల మధ్య ఉండగా, వారిలో బాలురు, బాలికలు ఉన్నారు.

అంతేకాక, ఆ ఇంట్లో ఇంతమంది చిన్నారులు ఉన్న విషయం చుట్టుపక్కల వారికి కూడా తెలియకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.చిన్నారులకు బయటి ప్రపంచంతో దాదాపు ఎలాంటి సంబంధం లేకుండా ఉంచినట్లు అధికారులు గుర్తించారు. వారిలో ఎవరినీ ఇప్పటివరకు తల్లిదండ్రు లు పాఠశాలకు పంపలేదు. చాలా కాలం పాటు బంధించబడటంతో వారు సాధారణంగా మాట్లాడటా నికే ఇబ్బంది పడుతున్నట్లు ఒహాయో అటార్నీ జనరల్ తెలిపారు. దాదాపు అందరూ అడవి మనుషుల్లా కనిపించారని ఆయన పేర్కొన్నారు. ఈ 16 మంది చిన్నారులూ ఒకే కుటుంబానికి చెందినవారని అధికా రులు వెల్లడించారు. రక్షించిన వెంటనే ఏడుగురు చిన్నారులను చికిత్స కోసం కొలంబస్‌లోని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్‌లో అత్యవసర చికిత్స కోసం తరలించాల్సి వచ్చింది. ఘటనలో పిల్లల తల్లిదండ్రు లు, తాతా అమ్మమ్మలైన గ్యారీ సైడర్స్ జూనియర్, గ్యారీ సైడర్స్ సీనియర్, క్రిస్టినా సైడర్స్, ఎలిజబెత్ సైడర్స్‌లపై సెకండ్-డిగ్రీ ఫెలనీ 'చైల్డ్ ఎండేంజర్ మెంట్' అభియోగాలు నమోదు చేశారు. అనంతరం వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచా రు. మరోవైపు ప్రతి నిందితుడికి 3 లక్షల డాలర్ల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేయాలని కోర్టు నిర్ణయించింది.

శుక్రవారం, జూలై 03, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# గురుపూజ ఎందుకు చేయాలి? గురువు విశిష్టత, ఆరాధన వల్ల కలిగే అద్భుత ఫలితాలు!



జీవితంలో ఎవరికైనా గురువు అవసరం. అది విద్యార్థులకైనా, ఆధ్యాత్మిక సాధకులకైనా సరే! అందుకే మన సనాతన ధర్మం 'ఆచార్య దేవోభవ!' అంటూ తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుకే ఇచ్చింది. 'గురు బ్రహ్మ గురు విష్ణు గురుర్దేవో మహేశ్వరః' అంటూ త్రిమూర్తుల అంశయే గురువు అని నొక్కి వక్కాణించింది. వారంలో మిగిలిన ఆరు రోజుల ఎలా ఉన్నా గురువారం మాత్రం గురువును తప్పకుండా ఆరాధించాలని శాస్త్రం చెబుతోంది. ఈ కథనంలో అసలు గురువును ఎందుకు ఆరాధించాలి? గురువు ఆరాధనకు ఎందుకంతటి విశిష్టత అనే విషయాలు తెలుసుకుందాం.అజ్ఞాన తిమిరాన్ని తొలగించే వెలుగు గురువుభారతీయ సంస్కృతిలో 'గురువు' అనే పదానికి దైవంతో సమానమైన స్థానం ఉంది. జ్ఞానాన్ని ప్రసాదించి, అజ్ఞానమనే చీకటిని తొలగించి, జీవితానికి సరైన మార్గదర్శనం చేసేవారే గురువు. సంస్కృతంలో 'గు' అంటే అజ్ఞానం లేదా చీకటి, 'రు' అంటే దానిని తొలగించేవాడు అని అర్థం. శిష్యునిలోని అజ్ఞానాన్ని పోగొట్టేవాడే గురువు.త్రిమూర్తి స్వరూపం"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః" అనే శ్లోకం ప్రకారం, గురువు బ్రహ్మలా జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు విష్ణువులా రక్షిస్తాడు మహేశ్వరునిలా మనలోని అజ్ఞానాన్ని లయం చేస్తాడు.ప్రత్యక్ష దైవం

సామాన్య మానవులకు దైవం కనిపించడు. దైవ దర్శనం కావాలంటే ఎన్నో ఉపాసనలు చేయాలి. కఠినమైన తపస్సులు ఆచరించాలి. కానీ, రోజూ మనకు ప్రత్యక్షంగా కనిపించే దైవం గురువు. భగవంతుడిని చేరే మార్గాన్ని గురువే చూపిస్తాడు.గురువును ఎందుకు స్మరించాలి ?గురువు ఒక శిల్పి లాంటి వాడు. బండరాళ్లపై అందమైన శిల్పాలు చెక్కి వాటికి పూజార్హత కలిగించగల ప్రజ్ఞశాలి గురువు. ఓ మంచి గురువు మలచిన శిష్యులు సంస్కారవంతులై సమాజానికి ఉపయోగపడతారు. ఆ విధంగా సమాజసేవ చేస్తున్న గురువును ప్రతినిత్యం స్మరించుకోవడం మన కర్తవ్యం. ప్రత్యేకించి గురువుకు శ్రేష్టమైన గురువారం రోజు గురువును ప్రసన్నం చేసుకోవడానికి ఎలా పూజించాలో చూద్దాం.

గురువారం గురుపూజ ఎలా చేయాలి?


ఒక్కో కుటుంబంలో ఒక్కో గురువును ఆరాధించే సంప్రదాయం ఉంటుంది. ప్రతి గురువారం మీరు ఆరాధించే గురువును ప్రత్యేకంగా పూజించడం వలన నిత్య జీవితంలో ఎదుర్కొనే అనేక సమస్యలకు సులభమైన పరిష్కారం లభిస్తుంది.చదువులో విజయం కోసం

"చదువది ఎంతకల్గిన రసజ్ఞత ఇంచుక చాలకున్న" అని భాస్కర శతక పద్యంలో వివరించినట్లుగా ఎన్ని చదువులు చదివినా, ఆ చదువుల సారం గ్రహించలేనప్పుడు ఆ చదువులు వ్యర్థం. గురువును పూజించడం వల్లనే చదువుల సారాన్ని గ్రహించగలిగే బుద్ధిబలం పెరుగుతుంది. అందుకోసం ప్రతి గురువారం గోవును పూజించడం, గోమాతకు గ్రాసం తినిపించడం మంచిది. ప్రతిరోజూ భగవద్గీత నుంచి ఒక్క శ్లోకాన్ని అయినా చదవడం మంచిది.వివాహంలో ఇబ్బందులా!జ్యోతిష్య శాస్త్రం ప్రకారం దేవ గురువు బృహస్పతి అనుగ్రహంతోనే జీవితంలో కళ్యాణ యోగం కలుగుతుంది. జాతకంలో గురువు అనుకూలత లేనప్పుడు ఇంటి గురువును గురువారం రోజు పూజించి, పూజామందిరంలో గురు యంత్రాన్ని స్థాపించాలి. గురువుకు ప్రీతికరమైన శెనగలు నానబెట్టి గోమాతకు తినిపించాలి. అలాగే పసుపు రంగు ప్రసాదాలు, వస్త్రాలు దానం చేయడం వలన గురువు అనుకూలత పెరిగి కళ్యాణ యోగం సిద్ధిస్తుంది.

ఆర్థిక బాధలుఆర్థిక సమస్యలు, ఋణబాధలతో సతమతమవుతున్న వారు గురువారం రోజు గురుచరిత్ర పారాయణ చేయడం, గురు దక్షిణామూర్తి స్తోత్రాలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రాలు పఠించడం వల్ల, పేదలకు అన్నదానం చేయడం వల్ల గురువు అనుకూలతతో ఆర్థిక సమస్యలు తొలగుతాయి.

విద్యాబుద్ధులు నేర్పించే గురువులను దైవంతో సమానంగా భావించి పూజించడం మన సంప్రదాయం. గురువు ఆవశ్యకత గ్రహించడం వల్లనే శ్రీరాముడు వశిష్టుని వద్ద, శ్రీకృష్ణుడు సాందీపుని వద్ద విద్య అభ్యసించారు. సాక్షాత్తు దైవ స్వరూపాలైన వారే గురువు వద్ద వినయంగా విద్య అభ్యసించి గురువు ఆవశ్యకతను లోకానికి తెలిపారు. అందుకే గురువును దైవం కన్నా మిన్న అని కూడా అన్నారు.గురువును గౌరవిద్దాం. గురువును పూజిద్దాం. శ్రీ గురుభ్యోనమముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ం విది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# శ్రీకృష్ణుడికి ఒక్క నమస్కారం ఎంత విలువైందో తెలుసా? - రోజూ చేశారంటే ఎంతో ఫలం అంటున్న పండితులు!



దేవుడికి, గురువులకు, పెద్దలకు నమస్కారం చేస్తుంటాం. మనలో ఉన్న అహంకారాన్ని తగ్గింపజేసి, పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్ తెలిపారు. మన సంప్రదాయంలో నమస్కారానికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అవి ఎన్ని రకాలు? రోజూ శ్రీకృష్ణుడికి నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సంప్రదాయ గ్రంథాల ప్రకారం నమస్కారమునకు ఉన్న ప్రాధాన్యతను పరిశీలిస్తే, నమస్కారము అంటే 'నేను నీకంటే తక్కువ వాడిని, నేను నీకు దాసుడిని' అని అర్థం. మనలో ఉన్నటువంటి అహంకారాన్ని తగ్గింపచేసుకుని పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం. అందుకే ధర్మశాస్త్ర గ్రంథాలు ఏం చెబుతాయంటే, అనేక వేల అశ్వమేథ యాగాలు చేసిన తర్వాత అవభృథ స్నానం అని ఒక ప్రత్యేక స్నానమాచరిస్తారు. ఆ అవభృథ స్నానం అనేది కొన్ని కోట్ల జన్మల పాపాలన్నీ పటాపంచలు చేస్తుందట.

రోజూ శ్రీకృష్ణుడిని పూజిస్తే

అవభృథ స్నానం అనే ప్రత్యేక స్నానం ఎంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందో శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేస్తే అది అంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందని ప్రామాణిక గ్రంథాలన్నీ తెలియజేస్తున్నాయి. అందుకే, రోజూ తప్పకుండా శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేసుకుని మన కార్యక్రమాలను ప్రారంభించినట్లయితే అద్భుతమైన శుభ ఫలితాలను సిద్ధింపచేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త మాచిరాజు. గురువులు, పెద్దలు, ఎవరు కనిపించినా సరే నమస్కరించడం ద్వారా విప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

నమస్కారం ఎన్ని రకాలంటే?

నమస్కారం అనేది 'కాయికం, వాచికం, మానసికం' అని మూడు రకాలుగా ఉంటుంది. కాయికం అంటే శరీరంతో చేసే నమస్కారం అని అర్థం. వాచకం అంటే మాటతో చేసే నమస్కారం. ఇక మానసికం అంటే మనసులో ఎదుటివారికి నమస్కారం చెప్పుకోవడం. వీటిల్లో ఏ నమస్కారమైన ఉత్తమ ప్రయోజనాలను కలిగింపజేస్తుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు.మన సంప్రదాయ గ్రంథాల్లో 'కాయికం' అనే నమస్కారాన్ని మళ్లీ నాలుగు రకాలుగా చెప్పారు. అవేంటంటే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం, పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం.

ఏకాంగ నమస్కారం అంటే ఏమిటంటే, ఎవరైనా పెద్దలు కానీ, గురువులు కానీ కనిపించినప్పుడు కేవలం శిరస్సు వంచి నమస్కారం చేయడం. ఇది కూడా ఉత్తమ ఫలితాలను కలిగింపజేస్తుందంటున్నారు.

త్రయాంగ నమస్కారం అంటే ఏమిటనగా, పెద్దలు, గురువులు కనిపించినప్పుడు శిరస్సు వంచి రెండు చేతులు శిరస్సు మీద ఉంచి చేసే నమస్కారం. అయితే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం కంటే పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం అద్భుతమైన శుభఫలితాలను కలిగింపజేస్తాయని చెబుతున్నారు.పంచాంగ నమస్కారం విషయానికొస్తే, శిరస్సు, రెండు చేతులు, రెండు భుజాలు మోకాళ్ల మీద ఉంచి మోకాళ్ల మీద చేసే నమస్కారంను 'పంచాంగ నమస్కారం' అనే పేరుతో పిలుస్తారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మంచి ఫలితాలు?సాష్టాంగ నమస్కారం అంటే ఏమిటంటే, రెండు చేతులు, రెండు భుజాలు, శిరస్సు, గడ్డం, రెండు చెవులు వీటన్నింటిని కూడా నేల మీద ఉంచి మోకరిల్లి చేసే నమస్కారాన్ని "సాష్టాంగ నమస్కారం" అంటారు. అన్ని నమస్కారాల కంటే ఇది చాలా శక్తివంతమైనది, గొప్పదిగా చెబుతారు.

శరీరంలో ఉన్నటువంటి ఎనిమిది అవయవాలతో చేసే నమస్కారం అని అర్థం. పెద్ద పెద్ద గురువులకు, దైవానికి సాష్టాంగ నమస్కారం చేస్తే ఫలితం అనేది చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే, పురుషులు మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. స్త్రీలు ఈ నమస్కారం చేయరాదు. మహిళలు పంచాంగ నమస్కారం మాత్రమే చేయాలి.

ఎటువంటి నమస్కారం చేయటానికి వీలుకానీ పక్షంలో అంజలి బంధం చూపించాలని చెబుతున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. దేవాలయానికి వెళ్లినప్పుడు అక్కడ భగవంతుడే గొప్పవాడు. అందుకే, దేవాలయంలో పెద్ద పెద్ద గురువులు, పీఠాధిపతులు దేవాలయంలో కనిపించినప్పటికీ అక్కడ వారికి సాష్టాంగ నమస్కారం చేయకూడదు.దేవాలయం దాటి బయటకు వచ్చాకే వారికి సాష్టాంగ నమస్కారం చేయాలి. అటువంటప్పుడు దైవస్వరూపమైనవారు, పీఠాధిపతులు, గురువులు, యతులు దేవాలయంలో కనిపించినప్పుడు వాళ్లకి అంజలి బంధం చూపించాలి.

అంజలి బంధం అంటే ఏమిటంటే, అరచేతులను పూర్తిగా మూసి ఉంచకుండా కొద్దిగా ఓపెన్ చేసి ఉంటే దాన్ని అంజలి బంధం అంటారు. అలా అంజలి బంధంతో గురువులకు నమస్కార భావన చూపించినట్లయితే నీ పట్ల నేను దాసుడిగా ఉన్నాననే అర్థం వస్తుంది.

అలాగే, ఎప్పుడైనా సరే గురువుల పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు లేదా పెద్ద పెద్ద వారి పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు మన కుడి చేయి వారి కుడి పాదం మీద, ఎడమ చేయి ఎడమ పాదం మీద ఉండాలి. అలా ఉంచేటప్పుడు కూడా కుడి చేయి పైన ఉండాలి. ఎడమ చేయి కింద ఉండాలి. ఆవిధంగా చేతులను ఉంచి నమస్కారం చేసినట్లయితే దాని వల్ల గురువుల సంపూర్ణమైన అనుగ్రహం కలుగుతుంది. గురు బలాన్ని పెంపొందింపచేసుకోవచ్చంటున్నారు . ఇలా మీరూ నమస్కారంలో ఉన్న ప్రత్యేక విధివిధానాలు పాటిస్తూ నమస్కార భావనతో మెలగండి. అంతటా ఉన్నటువంటి భగవంతుడి అనుగ్రహానికి సులభంగా పాత్రులు అవ్వండి అని చెబుతున్నారు ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు


# నీలి మేఘమాలవో, నీలాల తారవో!

నీలి మేఘ మాలవో, నీలాల తారవో! నీ సోయగాలలో మదినీ దోచిపోదువో.. రాగాల తేలిపోదమే! జాగేల చాలునే! రావో యుగాల ప్రేయసీ నన్నాదరించవే!" అంటూ ఖాళీగా ఉన్నపుడు మనసులో పాడుతుంటారా? లేదంటే ఖాళీ ప్లేట్ పట్టుకుని వేళ్లతో సరిగమలు వాయిస్తుంటారా?అవేమీ కాదు! నేను మ్యూజిక్ లవర్ మాత్రమే! అంటారా? సరిగ్గా ఇలాంటి వాళ్ల కోసమే ఓ సరికొత్త ట్రెండ్ నడుస్తోందని మీకు తెలుసా ఆపాత మధురాలు మొదలుకుని ఇవాళ్టి రొమాంటిక్ గీతాల వరకూ మనసుకి నచ్చిన పాటల్ని అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్. సమయం శనివారం సాయంత్రం. అక్కడికి మిమ్మల్ని ఎవరూ ఆహ్వానించరు! మీకు మీరుగా వెళ్లి ఆస్వాదించడమే! పదండి! జామింగ్ సెషన్స్ అంటే ఏమిటో చూద్దాం!వీకెండ్ అండే పార్టీలు, పబ్?లే అనుకుంటుంటారు చాలా మంది. కానీ, కొంత మందికే తెలిసిన ట్రెండ్ జామింగ్ సెషన్. కేవలం శనివారం సాయంత్రం ఓ చిన్నపాటి కెఫేలో కలుస్తారు. అందరూ కొత్తవాళ్లే! సంగీత విద్వాంసులెవరూ ఉండరు. మీకు నచ్చిన పాట, నచ్చిన రాగంలో పాడుకోవడమే కాదు! మీకు నచ్చిన మ్యూజిక్ పరికరాన్ని తీసుకుని స్వరాలు పలికించొచ్చు. అందరూ కొత్తవాళ్లే కావడంతో సిగ్గు పడాల్సిందేమీ లేదు. పైగా అక్కడికి వెళ్తే చాలు! మీ ఆనందం రెట్టింపవుతుందనడంలో గ్యారెంటీ ఖాయం.మహిళలూ – మీ జీవ గడియారం సరిగానే పనిచేస్తోందా?అక్కడకి వచ్చేవాళ్లంతా కొత్తవాళ్లే. కానీ, మైక్ ముందుకు వెళ్లగానే వాళ్ల బిడియం మాయమైపోయి పాడుతుంటే ఒకరు గిటార్ మీటుతుంటారు, మరొకరు కీబోర్డ్ పై



వేళ్లను నాట్యం చేయిస్తుంటారు. మిగిలిన వారంతా మీ పాటను వింటూ, మ్యూజిక్ ఎంజాయ్ చేస్తూ లయబద్ధంగా చప్పట్లు కొడుతుంటారు. మీ ప్రతిభ ఏమాత్రం కొలమానం కాదు! పాల్గొనడమే జామింగ్ సెషన్స్? ప్రత్యేకత.మహిళలకు మాత్రమే!మీ మనసుకి నచ్చిన పాటల్ని నచ్చినట్లుగా అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్ ప్రత్యేకత. ఇక్కడ ఎవరూ గొప్ప సింగర్లు, జడ్జిలు కాదు. సంగీతాన్ని ప్రేమించడమే వారి ప్రధాన అర్హత. అందుకే, గృహిణులు, విద్యార్థినులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు ఈ సంగీత వేదికల వైపు అడుగులు వేస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారూ అక్కడకు చేరుకుంటున్నారు. మోడర్న్ మహిళల 'ఎమోషనల్ డీటాక్స్' సెంటర్స్‌గా మెట్రో నగరాలకు పరిమితమైన వీటి సందడి నుంచి నేడు టైర్ 2,3 పట్టణాలకూ చేరుతోంది.ఒత్తిడిని మాయం చేసే "మ్యూజిక్ థెరపీ"ఉరుకుల, పరుగుల జీవనశైలితో మహిళలకు వ్యక్తిగత సమయం దొరకడం లేదు. ఈ జీవన ప్రయాణంలో తమని తాము కోల్పోతున్నామనే చాలామంది భావన. దీన్ని పోగొట్టేందుకు జామింగ్ సెషన్స్ వంటివి మ్యూజిక్ థెరపీగా పనిచేస్తున్నాయి. చాలామందికి పాటలు పాడాలనే కోరిక ఉన్నా 'స్టేజ్ ఫియర్' పెద్ద అవరోధంగా ఉంటుంది. 'ఎవరు, ఏమనుకుంటారో' అనే బిడియం వారిని అడ్డుగోడగా మారుతుంది. కానీ, ఈ జామింగ్ కల్చర్ వాటన్నింటినీ తుడిచేస్తుంది. తప్పులు దొర్లినా, స్వరం కాస్త అటు ఇటు అయినా పాడే ప్రతి పాటకూ చప్పట్ల రూపంలో మీకు ప్రోత్సాహం దొరుకుతుంది. సరిగ్గా ఇలాంటి ప్రోత్సాహక పూరిత స్వేచ్ఛా వాతావరణం అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఈ నేపథ్యంలో ఇంటి పనులు, ఉద్యోగాల్లో ఒత్తిడి ఫీలవుతున్న మహిళలే కాదు! విద్యార్థినులూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంస్కృతిలో భాగమవ్వడానికి గృహిణులూ ఆసక్తి చూపుతున్నారు. తమలో దాగున్న సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటూనే మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు.మనిషికీ, మనిషికీ మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో ఇలాంటి జామింగ్ సెషన్స్ (సంగీత వేదికలు) సామాజిక చొరవనూ పెంచుతున్నాయి. కేవలం పాటలే కాదు కొత్త ఆలోచనలకు సైతం వేదికవుతున్నాయి. వృత్తిపరమైన సలహాలు ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు కొత్త స్నేహాలు చిగురిస్తున్నాయి. మీరూ ఈ సంగీత సాయంత్రాల్లో పాల్గొనండి, వినిపించే ప్రతి రాగంలోనూ ఒక కొత్త కథ, పలికే ప్రతి స్వరంలోనూ ఒక కొత్త స్నేహం మిమ్మల్ని

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాలనుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.

బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.

వయస్సు పెరిగే కొద్ది వేధించే చర్మ సమస్యలు - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చుట!

ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట.అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నారు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు. పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకోండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు.ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పుడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట.స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు.రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీకరించాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినపుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట.టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# అమీన్‌పూర్‌లో భారీగా పట్టుబడిన గంజాయి : 17 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఐ నరేష్**





**అమీన్‌పూర్, జూలై 02:**
సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై తమ శాఖ చేపట్టిన విజయవంతమైన ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. అమీన్‌పూర్ పోలీసులు మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరం నిఘా ఉంచుతున్నామని, దీనిలో భాగంగానే ఈరోజు ఉదయం ఒడిశా నుండి మహారాష్ట్రకు తరలిస్తున్న భారీ గంజాయి నిల్వలను పట్టుకోగలిగామని సిఐ నరేష్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఔటర్ రింగ్ రోడ్డు (ఓ ఆర్ ఆర్) సుల్తాన్‌పూర్ ఎగ్జిట్-4 వద్ద పోలీసులు జరిపిన తనిఖీల్లో, చేపల బాక్సుల మాటున దాచిన 34.50 కేజీల గంజాయిని గుర్తించామన్నారు. దీని విలువ సుమారు రూ. 17 లక్షలు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**ఆపరేషన్ వివరాలు:**
ఈ రోజు (02.07.2026) ఉదయం ఒడిశాలోని మల్కన్‌గిరి నుండి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు 'మహీంద్రా బొలెరో పికప్ వాహనం' (నెంబర్: ఓ డి 30 ఎ 7774)లో గంజాయిని తరలిస్తున్న క్రమంలో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.
నిందితుల వివరాలు:
సుమిత్ బిపారి (వయస్సు 25) - ఒడిశా.
బాబుల్ మండల్ (వయస్సు 29) - ఒడిశా.
ప్రధాన నిందితుడు సుఖ్‌దేవ్ (ఒడిశా) పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు ముమ్మరం చేశామని సిఐ వెల్లడించారు.

**స్వాధీనం చేసుకున్నవి:**
34.50 కేజీల ఎండు గంజాయి. మహీంద్రా బొలెరో పికప్ వాహనం (ఓ.డి 30 ఎ 7774). 2 మొబైల్ ఫోన్లు. ఈ కేసులో మాదకద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్ డి పి ఎస్) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సుందర్ రెడ్డి (ఇన్‌స్పెక్టర్, ప్రత్యేక ఆపరేషన్ టీమ్ - ఎస్ ఓ టి), కె. రాజేష్ (సబ్ ఇన్‌స్పెక్టర్, ప్రత్యేక ఆపరేషన్ టీమ్ - ఎస్ ఓ టి), టి. విజయ్ రావు (సబ్ ఇన్‌స్పెక్టర్, అమీన్‌పూర్) మరియు పోలీసు సిబ్బంది సమర్థవంతంగా పనిచేశారని, వారిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారని సిఐ నరేష్ తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా కాటా శ్రీనివాస్ గౌడ్

**- కూతురి వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత**



**జన్నారం, జులై 02:**
కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా, జన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఉట్ల గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ వీరవిధేయుడు, దివంగత అన్నారం సాయిలు కుమార్తె వివాహం సందర్భంగా, సాయిలు కుటుంబ సభ్యులకు కాటా శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన సాయిలు సేవలను పార్టీ ఎన్నటికీ మరువదని, ఆయన కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమమే తమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, గుమ్మడిదల కౌన్సిలర్ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివరాజ్, మాజీ ఉప సర్పంచ్ రవి, నాయకులు యనగండ్ల నరేందర్, జింకల మధు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు రైల్వే భూముల్లో నివసిస్తున్న పేదలకు అండగా ఉంటా: ఎంపీ రఘునందన్‌రావు

**- బండ్లగూడలో రైల్వే స్టేషన్, ఈఎస్ఐ క్లినిక్ స్థలాలను పరిశీలించిన ఎంపీ**







**పటాన్‌చెరు, జూలై 2:** పటాన్‌చెరు నియోజకవర్గం, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఉన్న రైల్వే భూములు, రైల్వే స్టేషన్ మరియు పాత ఈఎస్ఐ క్లినిక్ స్థలాలను మెదక్ ఎంపీ రఘునందన్‌రావు గు రువారం ఉదయం క్షేత్రస్థాయిలో సందర్శించారు. రైల్వే స్థలంలో నివసిస్తున్న పేద ప్రజల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ పర్యటన చేపట్టారు.

**ప్రజలతో కలిసి పాదయాత్ర..**
బండ్లగూడలోని దోసన్ చెరువు వద్ద నుంచి పటాన్‌చెరు రైల్వే స్టేషన్ వరకు ఎంపీ రఘునందన్‌రావు కాలినడకన పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు వరకు ఉన్న రైల్వే సదు పాయం నిలిచిపోయి, ట్రాక్ తొలగించిన నేపథ్యంలోనే పేదలు ఆ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. రైల్వే భూమిలో ఆక్రమణలు చేయడం చట్టరీత్యా తప్పైనప్పటికీ, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారికి న్యాయం చేసే దిశగా రైల్వే అధికారులతో చర్చిస్తానని, త్వరలోనే అధికారులతో మరోసారి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

**రైల్వే స్టేషన్ ఆక్రమణపై ఆగ్రహం..**
పర్యటనలో భాగంగా పటాన్‌చెరు రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపీకి షాకింగ్ దృశ్యం కనిపించింది. స్టేషన్ పరిధిలో ఒక ప్రైవేట్ వ్యక్తి రైల్వే ప్రహరీ గోడకు గేటు వేసి, బోరు వేసి భూమిని కబ్జా చేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైల్వే అధికారులకు ఫోన్ చేసి క్షేత్రస్థాయిలో క్లాస్ పీకారు. పేదలకు నోటీసులు ఇస్తూనే, ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేస్తున్న వారిని ఎలా ఉపేక్షిస్తున్నారని అధికారులను నిలదీశారు. స్టేషన్‌ను కబ్జా చేసిన సదరు వ్యక్తిపై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

**కార్మికులకు ఈఎస్ఐ క్లినిక్ అందుబాటులోకి..**
అనంతరం పాత ఈఎస్ఐ క్లినిక్ స్థలాన్ని ఎంపీ రఘునందన్‌రావు పరిశీలించారు. ఈ స్థలాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, కార్మికులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. త్వరలోనే కార్మిక శాఖ అధికారులతో కలిసి వచ్చి, క్లినిక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి

**- మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్ ప్రతి మాసింగ్**



**మెదక్,జులై,2,**
యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదు,జిల్లాలో యూరియా సరఫరా పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్ మరియు మార్క్ ఫెడ్ లో 3617 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ కలదన్నారు. ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు 53,297 రైతులు 5706 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

# పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి

**- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి**
**- నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**




**మెదక్,జులై,2,**
ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు,సిబ్బంది విధి నిర్వహణ, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, వాటి పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సృజనకు సూచించారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, ప్రధాన కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ఇతర కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీలో రామాయంపేట్ సీఐ సైదా, ఎస్ఐ సృజనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా చరిత్రలో రికార్డు స్థాయి ధాన్యం కొనుగోలు

**జిల్లాలో జొన్నలు కొనుగోలు చేస్తాం**
**- ధాన్యం కొనుగోళ్లలో మీడియా పాత్ర అమోఘం,మీడియా సూచనలు, సలహాలు పాటించాం.**
**- ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే లక్ష మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు**
**-జిల్లాలో4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ**
**-రైతులఅకౌంట్లలోరూ 1005.66 కోట్ల రూపాయలు జమ**
**-101,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్,జులై,2**
జిల్లాలో సంపూర్ణంగా వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు విజయవంతం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,మెదక్ జిల్లా చరిత్రలో జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సంపూర్ణంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే 1.08 లక్ష మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు పండించారని,జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు. రైతుల అకౌంట్లలో రూ. 1005.66 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. 1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసి ఏప్రిల్ 08 న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 27వ తేదికి పూర్తి చేశామన్నారు. జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ -305, ఐకేపీ-185, డీసీఎంఎస్- 43 కేంద్రాల్లో కొనుగోలు జరిపామన్నారు. జొన్నలు కొనుగోలు చేస్తాం,జిల్లాలో జొన్న రైతులు ఎలాంటి ఆందోళన గురి కావద్దని, జొన్నల కొనుగోళ్ల గురించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. శుభ్రంగా ఉన్న జొన్నల్ని కొరడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3609 ముందు రైతుల నుండి 6347 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా సివిల్ సప్లై అధికారి పి.నిత్యానందశీ, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు న్యాయం చేస్తాం

## మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు బండ్లగూడలో పర్యటించిన ఎంపీ







**పటాన్ చెరు** :పటాన్ చెరు నియోజకవర్గం జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పర్యటించి రైల్వే భూములు, రైల్వే స్టేషన్ ను, ఈఎస్ఐ క్లినిక్ స్థలాన్ని సందర్శించారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలో రైల్వే స్థలంలో ఇళ్లు కట్టుకున్న పేదల విజ్ఞప్తి మేరకు గురువారం ఉదయం బండ్లగూడలో ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. బండ్లగూడ పరిధిలోని దోసెన్ చెరువు వద్దనుంచి పటాన్ చెరు రైల్వే స్టేషన్ వరకు కాలినడకన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ప్రజల సమక్షంలో రైల్వే అధికారులతో మాట్లాడి వివరాలు తీసుకుని తనను కలువాలని వారిని ఆదేశించారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ.. పటాన్ చెరు వరకు ఉన్న రైల్వే వసతిని నిలిపివేసి రైల్వే ట్రాక్ తో సహా తొలగించిన నేపథ్యంలో పేదలు ఇల్లు కట్టుకున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రైల్వే స్థలంలో కట్టుకోవడం తప్పని, అయినప్పటికీ పేదలకు న్యాయం చేయాలని వారి తరఫున అధికారులను కోరడం జరిగిందని అన్నారు. త్వరలోనే రైల్వే అధికారులతో కలిసి పర్యటిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం రైల్వే స్టేషన్ ను సందర్శించారు. అక్కడ ఒక ప్రైవేట్ వ్యక్తి రైల్వే ప్రహరీకి గేట్ పెట్టి రైల్వే స్టేషన్ ను కబ్జా చేసి బోర్ వేయడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రైల్వే అధికారులకు ఫోన్ చేసి పెద్దలకు నోటీసులు ఇచ్చి స్టేషన్ కబ్జా చేసిన వారిని ఎలా ఉపేక్షించారని మండిపడ్డారు. వెంటనే ఆ కబ్జాదారుపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈఎస్ఐ క్లినిక్ స్థలం సందర్శన

పాత ఈఎస్ఐ క్లినిక్ స్థలాన్ని ఎంపీ రఘునందన్ రావు సందర్శించారు. త్వరలోనే ఆ స్థలాన్ని కార్మికులకు ఉపయోగపడేలా తీర్చి దిద్దుతామని తెలిపారు. త్వరలోనే కార్మిక శాఖ అధికారులతో కలిసి వస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్, పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, దిశ కమిటీ సభ్యులు కాసాల సుధాకర్, స్థానిక బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకే జిల్లా మహాసభ !

## భారీ ఎత్తున నిర్వహణకు కమిటీల ఏర్పాటు



**సంగారెడ్డి** :జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను ఈనెల 9వ తేదీన భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. మహాసభ ఏర్పాట్లకు సంబంధించి గురువారం సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. అదే సమయంలో ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై చర్చించడానికి గాను 9వ తేదీన సంగారెడ్డిలో మహాసభ జరుపుతున్నామని వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నామని ప్రకటించారు.

జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణతో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,అధికారులు ఇతర ముఖ్యులు మహాసభకు హాజరవుతున్నందున అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో నేడు తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్న సంఘం తనదేనని అన్నారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాసభ పోస్టర్ ను విడుదల చేశారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధిక్, జిల్లా కోశాధికారి మసూద్, ఇతర ముఖ్యులు సిద్దన్న పాటిల్, శ్రీనాథ్ ,బసవరాజ్ , హాజీ, వెంకటరెడ్డి, మల్లేశం, శివకుమార్,బాసిత్ ,అన్వర్, మతీన్, విల్సన్, ఈశ్వర్ చవాన్, లక్ష్మణ్,సంగమేశ్వర్ , ప్రభాకర్, నజీర్,అంజయ్య, రమేష్ గౌడ్ ,వెంకటేష్, రవీందర్, పరంజ్యోతి, సత్తార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అనాథలైన చిన్నారులకు భరోసా: రూ.10 లక్షల ప్రభుత్వ పరిహారాన్ని అందజేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

## తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు భరోసా



**నెల్లూరు** :రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం భరోసానిచ్చింది. ప్రమాద బాధితులకు మంజూరైన రూ.10 లక్షల చెక్కును కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం నెల్లూరులోని తన కార్యాలయంలో బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. గత ఏడాది సెప్టెంబర్ 17న ఇందుకూరుపేట మండలం అరుంధతివాడకు చెందిన చల్లగుండ్ల శీనయ్య, ఆయన భార్య లక్ష్మి ఆత్మకూరు వెళ్ళి తిరిగి వస్తుండగా, సంగం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో వారి కుమార్తె చందు ప్రియ, కుమారుడు విశ్వాంత్ అనాథలుగా మిగిలారు.

ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే చొరవ:

ఈ విషాద ఘటన జరిగిన వెంటనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బాధితులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. అప్పట్లోనే తన వంతు బాధ్యతగా ఆ ఇద్దరు చిన్నారుల పేరిట చెరో లక్ష రూపాయలను బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి ఆ పత్రాలను అందజేశారు. అంతేకాకుండా, చిన్నారులకు 18 ఏళ్లు నిండే వరకు అంగన్‌వాడీ ద్వారా నెలకు రూ.4 వేల చొప్పున ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకు న్నారు. తాజాగా, ప్రభుత్వం తరపున మృతులిద్దరికీ చెరో రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల పరిహారం మంజూరైంది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సహకారంతో మంజూరైన ఈ చెక్కును ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి బాధితులకు అందించారు.

చిన్నారుల భవిష్యత్తుకు భరోసా:

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. "బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని , చిన్నారుల భవిష్యత్తు బాగుండాలని, వారి అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు మేము కృషి చేస్తాము" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# 30 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం: పదవీ విరమణ పొందిన డ్రైవర్ రమణయ్యకు ఆత్మీయ అభినందనలు!

## డ్రైవర్ రమణయ్య సేవలు అభినందనీయం : డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి





**నెల్లూరు** నెల్లూరు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో పనిచేసి పదవీ విరమణ పొందిన వేముల రమణయ్యకు డిఐపిఆర్‌వో కార్యాలయంలో ఘనమైన వీడ్కోలు లభించింది. డిప్యూటీ డైరెక్టర్ పి. వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, గత 30 ఏళ్లుగా రమణయ్య ప్రదర్శించిన పనితీరు, క్రమశిక్షణపై అధికారులు ప్రశంసల జల్లు కురిపించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిడి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, రమణయ్య గారు కేవలం విధి నిర్వహణకే పరిమితం కాకుండా, ఆఫీసు వాహనాన్ని తన సొంత వాహనంలా భావించి అత్యంత జాగ్రత్తగా చూసుకోవడం ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, ఆయనతో పనిచేసిన తోటి సిబ్బంది పట్ల ఎంతో ఆప్యాయంగా, సహనంతో వ్యవహరించేవారని గుర్తుచేసుకున్నారు. ఒక సాధారణ ఉద్యోగిగా చేరి, తన సుదీర్ఘ ప్రయాణంలో ఎంతోమంది అధికారులతో పనిచేసిన రమణయ్య, ప్రతి ఒక్కరి మన్ననలను పొందడం గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రమణయ్య దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటూ ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్‌వో రవికుమార్, ఏవిఎస్ శివరాం ప్రసాద్, పిఆర్‌వో వినోద్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ షేక్ నాయబ్, జూనియర్ అకౌంటెంట్ భవాని, రికార్డు అసిస్టెంట్ శోభన్ బాబుతో పాటు కార్యాలయ సిబ్బంది అంతా పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# సోమిరెడ్డి సమక్షంలో టీడీపీ గూటికి చెర్లోపల్లి వైసీపీ కుటుంబాలు





**నెల్లూరు** : సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతోంది. పార్టీ అభివృద్ధి పట్ల ఆకర్షితులై స్థానిక నాయకుల నాయకత్వంలో వైఎస్సార్‌సీపీకి చెందిన 25 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మనుబోలు మండలం చెర్లోపల్లికి చెందిన ఈ కుటుంబాలు, కలికి వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు అశోక్, అల్లూరు సుమన్ మరియు చిల్లకూరు నరసింహల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం గమనార్హం. ?ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని పేర్కొన్నారు. కలికి వేణుగోపాల్ రెడ్డి, పొన్నూరు అశోక్, అల్లూరు సుమన్, చిల్లకూరు నరసింహల సారథ్యంలో.. మంగళపూరి శ్రీనివాసులు రెడ్డి, నావూరు వెంకటరమణయ్య, వెంకటేష్, శీనయ్య, శోభన్, సాయి, మనోహర్, మౌళి, గురవయ్య, కావేరి, వెంకటరమణమ్మ, ఇంద్రసేనమ్మ, ప్రవల్లిక, లక్ష్మమ్మ, నీలం బాలకృష్ణ, వెంకటేష్, ధనమ్మ, పందిళ్ల రవి, తీగుంట పెంచలయ్య తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# ఉపాధి కూలీలకు గూడూరు ఎమ్మెల్యే భరోసా

## బూదనం గ్రామంలో 'వికసిత్ భారత్' కార్యక్రమానికి శ్రీకారం!






**నెల్లూరు** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గర్ ఆవిజిక మిషన్ గ్రామీణ' (వి.బి.జి.రామ్.జి ) పథకం ఉపాధి హామీ కూలీలకు కొండంత అండగా నిలుస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్పష్టం చేశారు. చిల్లకూరు మండలం బూదనం గ్రామంలో ఈ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా పని ప్రదేశానికి చేరుకుని, కూలీల వద్దకు వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలతో ఎంతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని , వారికి ఏడాది పొడవునా ఎక్కువ పనిదినాలు కల్పించడమే కాకుండా, వేతన చెల్లింపుల్లో జాప్యం లేకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి నిధులు జమ అయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కూలీలు తమ హక్కులను, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ, ఏపీవో గిరిబాబు , పలువురు అధికారులు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరులో వైభవంగా చంద్రప్రభ వాహన సేవ

## ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరుస్తున్న బ్రహ్మోత్సవాలు



**నెల్లూరు** గూడూరు పట్టణంలోని రాజావీధిలో వెలసిన భక్తుల కొంగు బంగారం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన 'చంద్రప్రభ వాహన సేవ' కన్నుల పండువగా సాగింది. సాయంత్రం వేళ, ప్రత్యేకంగా అలంకరించిన చంద్రప్రభ వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. పట్టువస్త్రాలు, విలువైన ఆభరణాలు, రంగురంగుల విశేష పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించబడిన స్వామి వారిని చూసి భక్తులు పరవశించిపోయారు. ఈ సమయంలో ఆలయ ప్రాంగణం అంతా "గోవిందా.. గోవిందా" అనే నామస్మరణతో మారుమోగింది. చంద్రప్రభ వాహన సేవను వీక్షించేందుకు గూడూరు పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలక మండలి చైర్మన్ శ్రీకంటి రామమోహన్ రావు పర్యవేక్షణలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ?ఈ అపురూపమైన బ్రహ్మోత్సవ వేడుకల్లో భక్తులందరూ పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ శ్రీకంటి రామమోహన్ రావు కోరారు.

# ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లీ



గాయం కారణంగా ఆఫ్ఘానిస్థాన్ సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ.. జూలై 14 నుంచి ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్‌తో కలిసి కోహ్లీ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే, అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే బరిలోకి దిగుతాడని బీసీసీఐ పేర్కొంది. ఈ 3 మ్యాచ్‌ల సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. గాయం కారణంగా అఫ్ఘానిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ .. ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు సిద్ధం అవుతున్నాడు. జులై 14 నుంచి జరగనున్న ఈ సిరీస్ కోసం ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది బీసీసీఐ. ఈ జట్టులో విరాట్ కోహ్లీకి సైతం చోటు దక్కింది. అయితే పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే అతడు బరిలోకి దిగుతాడని కండిషన్ పెట్టింది. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీ.. ఫిట్‌నెస్‌పై ఫోకస్ చేశాడు. గ్రౌండ్‌లోకి అడుగుపెట్టాడు.భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్‌తో కలిసి విరాట్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఇందుకు సంబంధించిన ఫొటో, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇది చూసిన అభిమానులు.. కింగ్ వచ్చేస్తున్నాడు అని కామెంట్లు చేస్తున్నారు. కోహ్లీ రీఎంట్రీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొంటున్నారు. టెస్ట్, టీ20లకు గుడ్‌బై చెప్పిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం కేవలం 50 ఓవర్ల క్రికెట్ ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో కచ్చితంగా ఆడాలని పట్టుదలతో ముందుకెళుతున్నాడు. దీంతో అతడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది. రోహిత్ శర్మ సైతం వన్డే ప్రపంచకప్‌లో ఆడాలంటే.. ఇంగ్లాండ్ గడ్డపై సత్తాచాటడం ముఖ్యం. ఇక ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు చోటు దక్కలేదు. కానీ కాస్త విరామం తర్వాత జస్‌ప్రీత్ బుమ్రా.. తిరిగి జట్టులోకి వచ్చాడు.

# సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ పర్యటనకు భారత్..



ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రద్దయిన భారత్ బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సిరీస్‌లను తిరిగి నిర్వహిస్తామని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) ప్రకటించింది. బీసీసీఐతో విభేదాలు తలెత్తినప్పటికీ సెప్టెంబర్‌లో మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లకు ఆతిథ్యం ఇస్తామని ధీమా వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులను నిరసిస్తూ ఆ దేశ ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి తొలగించాలని భారత్‌లో పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. ఈ నిరసనలకు తలొగ్గిన బీసీసీఐ.. కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించాలని ఆ ఫ్రాంచైజీని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని తప్పుబట్టిన బంగ్లాదేశ్ ప్రభుత్వం.. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వింది.ఇదే సందు అని భావించిన పాకిస్థాన్.. బంగ్లాదేశ్‌ను రెచ్చగొట్టింది. దాంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య క్రికెట్ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భద్రతా కారణాలను చూపుతూ.. భారత్ వేదికగా జరిగిన ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని కూడా బీసీబీ బహిష్కరించింది. దాంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ బరిలోకి దిగింది. అయితే బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడంతో మళ్లీ ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది వాయిదా పడిన ద్వైపాక్షిక సిరీస్‌లను ఈ ఏడాది సెప్టెంబర్‌లో నిర్వహించేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రయత్నాలు చేస్తుంది. ఈ విషయంపై బీసీబీ మీడియా కమిటీ ఛైర్మన్ ఆసిఫ్ రబ్బానీ మాట్లాడుతూ.. 'మేం ప్లాన్ ప్రకారం భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లను నిర్వహిస్తాం. భారత్‌తో సహా ఇతర ద్వైపాక్షిక సిరీస్‌ల మీడియా హక్కుల అమ్మకం కోసం మేం టెండర్ జారీ చేశాం. ఈ వేలంలో మంచి స్పందన వస్తుందని మేం ఆశిస్తున్నాం. భారత్‌తో సిరీస్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలుసు. ద్వైపాక్షిక సిరీస్‌ల విషయంలో బీసీసీఐ నుంచి సాను కూలమైన సంకేతాలు ఉన్నాయి.'అని తెలిపారు. బీసీబీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఆగస్ట్ 28న భారత జట్టు బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. మూడు వన్డేల సిరీస్ సెప్టెంబర్ 1,3,6 తేదీల్లో జరగను ండ గా.. సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో మూడు టీ20ల సిరీస్ జరగాల్సి ఉంది. వాస్తవానికి ఈ సిరీస్‌ల ను 2025 ఆగస్ట్ సెప్టెంబర్‌లో నిర్వహించాలని నిర్ణ యిం చారు. అయితే ఇరు జట్ల బోర్డుల అంగీకా రంతో.. ఈ సిరీస్‌ను 2026 సెప్టెంబర్‌కు వాయిదా వేశారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు, ఇరు జట్ల షెడ్యూళ్లను దృష్టిలో ఉంచుకొనిఈ నిర్ణయం తీసుకు న్నట్లు రెండు బోర్డులు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి.

# ఇషాన్ కిషన్ సరికొత్త హిస్టరీ క్రియేట్



ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన లేటెస్ట్ ప్లేయర్ ర్యాంకింగ్స్ లో ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. తన టీమ్‌మేట్ అభిషేక్ శర్మను వెనక్కి నెట్టి వరల్డ్ నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా టాప్ ప్లేస్ లో సెటిల్ అయ్యాడు. దాదాపు ఏడాది కాలంగా నంబర్ వన్ సీటులో కొనసాగుతున్న అభిషేక్ శర్మకు కిషన్ చెక్ పెట్టాడు. ఐర్లాండ్‌తో బెల్ఫాస్ట్‌లో జరిగిన సిరీస్ లో ఇండియా 0–2 తో ఓడిపోయినప్పటికీ, అంతకుముందు టీ20 వరల్డ్ కప్ లో కిషన్ చూపించిన మెరుపు పర్ఫార్మెన్స్ అతనికి ఈ కెరీర్ బెస్ట్ రేటింగ్‌ను తెచ్చిపెట్టింది. వరల్డ్ కప్ లో కిషన్ ఏకంగా 200 కి పైగా మైండ్ బ్లోయింగ్ స్ట్రైక్ రేట్‌తో 317 రన్స్ స్కోర్ చేశాడు. ఇందులో కొలంబోలో పాకిస్తాన్‌పై ఆడిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ కూడా ఉంది. ప్రెజెంట్ అభిషేక్ శర్మ కంటే కిషన్ కేవలం ఏడు రేటింగ్ పాయింట్ల లీడ్ లో ఉన్నాడు. ఇండియా తరఫున విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ ల తర్వాత టీ20 ర్యాంకింగ్స్ లో నంబర్ వన్ ప్లేస్ సాధించిన ఫోర్త్ ఇండియన్ మెన్స్ బ్యాటర్‌గా కిషన్ ఒక ఎలైట్ క్లబ్ లో జాయిన్ అయ్యాడు. ఇండియాపై సిరీస్ విక్టరీ కొట్టిన ఐర్లాండ్ ప్లేయర్లకు కూడా ఈ ర్యాంకింగ్స్ లో మంచి లాభం చేకూరింది. ఐరిష్ కెప్టెన్ లార్కాన్ టక్కర్ నాలుగు ప్లేసెస్ జంప్ చేసి 77వ స్థానానికి చేరగా, ఓపెనర్ రాస్ అడైర్ ఆరు స్థానాలు ఎగబాకి 84వ ర్యాంక్ అందుకున్నాడు. బౌలింగ్ విభాగంలో ఇండియా సిరీస్ లో 4 వికెట్లు తీసిన ఐర్లాండ్ సీమర్ మాథ్యూ హంఫ్రీస్ కెరీర్ బెస్ట్ రేటింగ్ తో 25వ స్థానానికి చేరుకున్నాడు. టీ20 ఆల్‌రౌండర్ల లిస్టులో ఇండియా ప్లేయర్ శివం దూబే మూడు స్థానాలు ఇంప్రూవ్ చేసుకుని సెవెంత్ ప్లేస్ లో నిలవగా, ఐర్లాండ్ ప్లేయర్లు గారెత్ డెలానీ 24వ ర్యాంక్ కు, హ్యారీ టెక్టర్ 38వ ర్యాంక్ కు దూసుకొచ్చారు. టీ20లే కాకుండా ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ లోనూ ఒక మేజర్ చేంజ్ జరిగింది. ఆస్ట్రేలియా పవర్‌ఫుల్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తన కెరీర్ లోనే ఫస్ట్ టైమ్ వరల్డ్ నంబర్ వన్ టెస్ట్ బ్యాటర్‌గా హిస్టారికల్ రికార్డ్ క్రియేట్ చేశాడు. నాటింగ్‌హామ్‌లో న్యూజిలాండ్ తో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ బ్యాటర్లు హ్యారీ బ్రూక్, జో రూట్ దారుణంగా ఫెయిల్ అవ్వడం వల్ల ట్రావిస్ హెడ్‌కు ఈ లక్కీ ఛాన్స్ దక్కింది. అంతకుముందు టాప్ లో ఉన్న హ్యారీ బ్రూక్ సెకండ్ ప్లేస్ కు పడిపోగా, జో రూట్ రెండు స్థానాలు కోల్పోయి థర్డ్ ర్యాంక్ లో సెటిల్ అయ్యాడు. ట్రెంట్ బ్రిడ్జ్ టెస్ట్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ పై న్యూజిలాండ్ సాధించిన బిగ్ విక్టరీ వల్ల కివీస్ బ్యాటర్ రచిన్ రవీంద్ర సెవెంత్ ప్లేస్ కు, డారిల్ మిచెల్ 11వ స్థానానికి, డెవాన్ కాన్వే ఏకంగా 14 స్థానాలు ఎగబాకి 15వ ర్యాంక్ కు దూసుకెళ్లారు. టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ లో ఇండియా ఏస్ పేస్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ తన కింగ్ సైజ్ పొజిషన్ ను దక్కించుకున్నాడు. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ సెండ్ ప్లేస్ కు పడిపోవడంతో బుమ్రా ఒంటరిగా నంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. కాగా మ్యాచ్ మధ్యలోనే ఇంటర్నేషనల్ క్రికెట్ కు రిటైర్మెంట్ అనౌన్స్ చేసిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ రెండు స్థానాలు ఇంప్రూవ్ చేసుకుని టెస్ట్ ఆల్‌రౌండర్లలో థర్డ్ ప్లేస్ తో తన కెరీర్ ను ఎండ్ చేశాడు. మరోవైపు యాంటిగ్వాలో శ్రీలంకపై వెస్టిండీస్ సాధించిన సంచలన విజయం వల్ల వారి స్పీడ్‌స్టర్స్ షమర్ జోసెఫ్ 14వ స్థానానికి, కెమర్ రోచ్ 17వ స్థానానికి చేరారు.

# భారత్, ఇంగ్లాండ్ తొలి టీ20 మ్యాచ్ వర్షార్పణం

**- 189 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్**



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. అభిషేక్ శర్మ (59), శ్రేయస్ అయ్యర్ (68) హాఫ్ సెంచరీలతో 189 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే భారత్ ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం తీవ్రం కావడంతో ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు వీలుపడలేదు. అంపైర్లు డీఎల్ఎస్ పద్ధతిలో ఓవర్లను కుదించినా వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు.ఐర్లాండ్‌తో సిరీస్‌లో తేలిపోయిన భారత బ్యాటర్లు.. వేదిక మారగానే సత్తాచాటారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ 24 బంతుల్లో 59 రన్స్ బ్యాట్ ఝుళిపించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 68 రన్స్) సైతం ఫర్వాలేదనిపించాడు. చివర్లో శివమ్ దూబె (21 బంతుల్లో 42 రన్స్) మంచి ఫినిషింగ్ ఇచ్చాడు. దీంతో 7 వికెట్ల నష్టానికి టీమిండియా 189 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్ 3 వికెట్లు తీశాడు. ఆదిల్ రషీద్, సామ్ కర్రన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. నిజానికి ఈ మ్యాచ్ ప్రారంభం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. కానీ ఆటకు అంతరాయం కలిగేంత కాదు. ఆ చిరు జల్లుల మధ్య భారత బ్యాటింగ్ కొనసాగించారు. కానీ ఇన్నింగ్స్ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వర్షం ఎక్కువ కావడంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితమయ్యారు. వర్షం తగ్గితే మ్యాచ్ నిర్వహించేందుకు అంపైర్లు ప్రయత్నించారు. అందుకోసం ఇంగ్లాండ్ లక్ష్యాన్ని సవరించారు. కానీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాలేదు. మరోవైపు చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా భారత్ ఆడిన మూడు మ్యాచులు ఫలితం రాకుండానే ముగియడం గమనార్హం. 2002, 2011లో ఇంగ్లాండ్‌తో జరగాల్సిన వన్డే మ్యాచులలో ఫలితం రాలేదు. వర్షం కారణంగా ఆ మ్యాచులు రద్దు చేశారు. తాజా సిరీస్‌లో తొలి టీ20 మ్యాచ్ కూడా వర్షార్పణ అయింది. ఈ సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ జులై 4న జరగనుంది.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 6 పరుగులకే శాంసన్, ఇషాన్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఓపెనర్ అభిషేక్ శర్మ (24 బంతుల్లో 59) మెరుపు హాఫ్ సెంచరీతో ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడగా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (68) బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖర్లో శివమ్ దూబె (42ని) రాణించడంతో భారత్ భారీ స్కోరును నమోదు చేసింది.ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టీ20 మ్యాచులో భారత జట్టు భారీ స్కోరు చేసింది. చెస్టర్ లీ స్ట్రీట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచులో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ బ్యాటర్లు రాణించారు. ఓపెనర్ అభిషేక్ శర్మ .. ఇంగ్లాండ్ బౌలర్లను షేక్ చేశాడు. శ్రేయస్ అయ్యర్ కూడా హాఫ్ సెంచరీ చేయడంతో భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 189 పరుగులు స్కోరు చేసింది. సంజూ శాంసన్.. వరుసగా మూడో మ్యాచులో విఫలమయ్యాడు. ఏడు బంతుల్లో ఒక పరుగు మాత్రమే చేసి పెవిలియన్ చేరిపోయాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్.. రనౌట్ అయ్యాడు. 2 బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయకుండానే నిష్క్రమించాడు. దీంతో భారత్.. 6 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ ఈ సమయంలో అభిషేక్ శర్మ అదరగొట్టాడు. తనదైన శైలిలో బ్యాట్ ఝుళిపించాడు. 20 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మ.. మొత్తంగా 24 బంతుల్లో 59 రన్స్ చేసి ఔట్ అయ్యాడు. ఇందులో 4 సిక్సులు, ఆరు ఫోర్లు ఉన్నాయి. ఇక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 47 బంతుల్లో 68 పరుగులు చేశాడు. చివర్లో శివమ్ దూబె ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. 21 బంతుల్లో 42 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమిండియా 7 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది.



# సెనెగల్‌పై బెల్జియం సంచలన విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ మ్యాచ్‌లో బెల్జియం అద్భుత విజయం సాధించింది. సెనెగల్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఒకానొక దశలో 0–2తో వెనుకబడిన బెల్జియం, అనూహ్యంగా పుంజుకుని 3–2 తేడాతో గెలిచి అందరినీ ఆశ్చర్యపర్చింది. మ్యాచ్ ముగియడానికి కొన్ని క్షణాల ముందు యూరి టైల్‌మన్స్ పెనాల్టీని గోల్‌గా మలిచి బెల్జియంకు అపురూప విజయాన్ని అందించాడు. ఈ గెలుపుతో బెల్జియం ప్రి-క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. సెనెగల్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ హిస్టరీలో బెల్జియం, సెనెగల్ జట్లు తలపడటం ఇదే మొదటిసారి. మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికే బెల్జియం తరపున లియాండ్రో ట్రోసార్డ్ గోల్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఆ తర్వాత పూర్తి ఆధిపత్యం సెనెగల్‌దే అయ్యింది. 'లయన్స్ ఆఫ్ టెరంగో'గా పిలవబడే సెనెగల్ ఆటగాళ్లు మైదానంలో చిరుతల్లా కదిలారు. దిగ్గజ ఆటగాడు సాడియో మానే పెనాల్టీ బాక్స్ వైపు ఒక అద్భుతమైన క్రాస్ పాస్ అందించాడు. దీనిని అందుకున్న ఇస్మాయిలా గోల్ చేయడానికి ప్రయత్నించగా, బంతి పోస్ట్‌కి తగిలి రీబౌండ్ అయింది. అయితే, అక్కడే అప్రమత్తంగా ఉన్న సెనెగల్ యువ మిడ్‌ఫీల్డర్ హబీబ్ దియారా ఆ రీబౌండ్ బంతిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా గోల్ పోస్ట్‌లోకి నెట్టాడు. దీంతో మ్యాచ్ మొదటి అర్ధభాగంలో సెనెగల్ 1–0 ఆధిక్యాన్ని సంపాదించింది. సెకండాఫ్ ప్రారంభమైన వెంటనే బెల్జియం కోలుకుంటుందని భావించిన అభిమానులకు సెనెగల్ మళ్లీ షాక్ ఇచ్చింది. సెకండాఫ్ మొదలైన కేవలం ఆరు నిమిషాలకే లాంగ్ బాల్‌ను ఇస్మాయిలా అద్భుతంగా అందుకున్నాడు.

# హార్దిక్ పాండ్యాతో సీఎస్కే ట్రేడ్ డీల్ జరగలేదు

**• సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడి**



ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరుతున్నాడనే ప్రచారానికి సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథన్ బ్రేక్ వేశారు. హార్దిక్ ట్రేడింగ్‌పై తమ ఫ్రాంచైజీలో ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ ముగిసిన తర్వాతే.. ఐపీఎల్ 2026 ప్రదర్శనపై రివ్యూ నిర్వహించి, ఐపీఎల్ 2027 ట్రేడ్‌లపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. దీంతో హార్దిక్ ట్రేడ్‌పై ఊహాగానాలకు చెక్ పడ్డట్లయింది. ఐపీఎల్ 2026 ముగిసినప్పటి నుంచి సోషల్ మీడియాలో హార్దిక్ పాండ్యా చర్చనీయాంశంగా మారిపోయాడు. మూడేళ్ల క్రితం ముంబై ఇండియన్స్‌లోకి కెప్టెన్‌గా రీఎంట్రీ ఇచ్చిన అతడు.. ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయాడు. ఈ మూడు సీజన్లలో ముంబై రెండు సార్లు లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. దానికి తోడు జట్టులో అతడు ఒంటరి అయ్యాడని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్యా వచ్చే ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబైని వీడతాడని జోరుగా వార్తలు వస్తున్నాయి.ఇటీవల ఈ వార్తలు మరింత పెరిగాయి. ట్రేడ్ విండోలో అతడిని దక్కించుకునేందుకు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయని సమాచారం. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్ సైతం అతడి కోసం ప్రయత్నిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈవో కాశీ విశ్వనాథన్ స్పందించారు. హార్దిక్ పాండ్యాను ట్రేడ్ ద్వారా జట్టులోకి తీసుకురావడంపై ఇప్పటివరకు చర్చలు జరగలేదని స్పష్టం చేశారు."హార్దిక్ పాండ్యా ట్రేడ్ విషయంపై ఇప్పటివరకు మా ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్‌లో ఎలాంటి చర్చ జరగలేదు. ఐపీఎల్ 2026పై రివ్యూ మీటింగ్ జరిగిన తర్వాతే.. ట్రేడ్‌లపై నిర్ణయాలు తీసుకుంటాం. మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) ముగిసిన తర్వాత ఐపీఎల్ 2026పై రివ్యూ ఉంటుంది" అని కాశీ విశ్వనాథన్ వెల్లడించారు. దీంతో చెన్నై సూపర్ కింగ్స్‌లో హార్దిక్ పాండ్యా వెళ్లడం దాదాపుగా ఖరారైందని వార్తలకు చెక్ పడినట్లయింది. ఇక మేజర్ లీగ్ క్రికెట్ ప్రస్తుతం అమెరికాలో జరుగుతోంది. జులై 18 వరకు ఈ లీగ్ జరగనుంది. ఇందులో సీఎస్‌కే అనుబంధ జట్టైన టెక్సాస్ సూపర్ కింగ్స్ కూడా పాల్గొంటోంది. అందుకే ఎంఎల్‌సీ ముగిసిన తర్వాతే ఐపీఎల్ 2027 సీజన్‌పై పూర్తి సమీక్ష నిర్వహించి, ట్రేడ్‌లపై నిర్ణయం తీసుకోనున్నట్లు సీఎస్‌కే యాజమాన్యం స్పష్టం చేసింది. మరోవైపు హార్దిక్ పాండ్యా కోసం ఏడు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నట్లు సమాచారం. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ మినహా.. మిగతా ఫ్రాంఛైజీలు అతడిని దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయట!

# ధృవ్ విక్రమ్‌తో మైత్రీ మూవీస్ చిత్రం ప్రారంభం

ఇటీవల బైసన్‌తో మెప్పించిన కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కుమారుడు, యువ సంచలనం ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఒక సరికొత్త చిత్రాన్ని ప్రకటించింది. ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లో నాలుగో సినిమాగా వర్కింగ్ టైటిల్స్‌తో రూపొందుతున్న ఈ భారీ చిత్రం చెన్నైలో చిత్ర యూనిట్ సభ్యులు, పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లోనే ఇప్పటివరకు రాని ఒక డిఫరెంట్ జోనర్‌లో, అవుట్ అండ్ అవుట్ పక్కా కమర్షియల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని మలిచేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు డైరెక్టర్ కరణ్ ఎ. కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, ఆయనతో పాటు రైటర్ శబీ సంయుక్తంగా ఈ చిత్రానికి స్క్రిప్ట్‌ను మరియు డైలాగ్స్‌ను అందిస్తున్నారు. కేవలం కథానాయకుడి పాత్రే కాకుండా సినిమాలో మిగిలిన పాత్రలు కూడా చాలా బలంగా ఉంటాయని, ఈ నేపథ్యంలోనే చిత్రంలో కీలక పాత్రల కోసం ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ మరియు యాక్టర్ సాయి దీనలను ఎంపిక చేసినట్లు చిత్రబృందం వెల్లడించింది. విక్కీ సినిమాటోగ్రాఫర్‌గా విజువల్స్ అందిస్తుండగా, చియాన్ ఎడిటర్‌గా, జి.ఎమ్. శేఖర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇందులో




హై-వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ డిజైన్ చేయడం కోసం ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్ వి.ఎమ్. మోర్‌ను రంగంలోకి దించారు. ఈ పూజా కార్యక్రమాలతోనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు కూడా శరవేగంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో ఈ సినిమాకు సంబంధించిన పూర్తి తారాగణం, హీరోయిన్ మరియు టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా వెల్లడిస్తారని సమాచారం.

# దసరాకు విశ్వంభర

## సన్నాహాలు చేస్తోన్న చిత్రబృందం




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'విశ్వంభర' విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బ్జడెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహలు చేస్తుంది. చిరంజీవి ఎపిక్ ఫాంటసీ 'విశ్వంభర' దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ 'బింబిసార' చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. 'అంజి', 'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# 10న వస్తున్న లఖిల్ లెనిన్

## గ్యాప్ తరవాత విజయం కోసం ఎదురుచూపు



'లెనిన్'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అఖిల్. మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాను మూడేళ్లు విరామం తీసుకోవడానికి గల కారణాన్ని అఖిల్ వివరించారు. ఏజెంట్' సినిమా విడుదలైన మూడు నెలలకు నేను ప్రమాదవశాత్తు బాత్రూంలో పడ్డాను. గాజు ముక్కలు నా చేతికి బలంగా గుచ్చుకున్నాయి. ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్రచికిత్సలు జరిగాయి. 48 కుట్లు పడ్డాయి. 8 నెలల పాటు బరువులు ఎత్తలేకపోయాను. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి 16 నెలలు పట్టింది. మూడేళ్లు విరామం తీసుకున్నందుకు నా అభిమానులు నాపై కోపంగా ఉన్నారు. ఇలా మరోసారి జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను అని అఖిల్ చెప్పారు. లెనిన్ చిత్రం గురించి మాట్లాడుతూ.. కథ వినగానే కొత్త అనుభూతి కలిగిందన్నారు. పాత్రల్లోని విభిన్న కోణాలు ఆశ్చర్యపరిచాయని తెలిపారు. ఇలాంటి కథే కాదు.. ఈ అంశంమీద ఒక్క సినిమా కూడా రాలేదని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి సినిమాతోనే కమ్‌బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

# జైలర్-2 షూటింగ్ పూర్తి

## ప్రత్యేక పాత్రలో హృత్రిక రోషన్

మాఫియా, ప్రతీకార నేపథ్యం, కుటుంబ అంశాల మేళవింపుగా రూపొంది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'జైలర్'. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. తాజాగా 'జైలర్ 2' షూటింగ్ పూర్తయినట్లు టీమ్ తెలిపింది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. నిజానికి ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పూర్తయింది. కానీ, నెల్సన్ ఈ కథలో మరికొన్ని కొత్త సన్నివేశాలు యాడ్ చేసి 25 రోజుల పాటు మళ్లీ షూటింగ్ నిర్వహించారు. తాజాగా అవి కూడా పూర్తయినట్లు చిత్రబృందం పేర్కొంది.ఈ చిత్రంలో హృతిక్ రోషన్ అతిథి పాత్రలో నటిస్తున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఆయన చెన్నై రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఈ 25 రోజుల షెడ్యూల్‌లో ఆయనకు సంబంధించిన సన్నివేశాలనే చిత్రీకరించారని సమాచారం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుందని గతంలో శివరాజ్ కుమార్ తెలిపారు.

-------




# ఫ్రాన్స్‌లో రాజమౌళికి అరుదైన గౌరవం...


## 'వాల్ ఆఫ్ ఫిల్మ్‌మేకర్స్'పై జక్కన్న పేరు




ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. చలనచిత్ర రంగానికి పురిటిగడ్డగా భావించే ఫ్రాన్స్‌లోని లయోన్‌లో ఉన్న ప్రతిష్ఠాత్మక 'ఇన్‌స్టిట్యూట్ లుమియర్' ఆయన్ను ఘనంగా సత్కరించింది. అక్కడి ప్రఖ్యాత 'వాల్ ఆఫ్ ఫిల్మ్‌మేకర్స్' పై రాజమౌళి పేరుతో శాశ్వత స్మారక ఫలకాన్ని ప్రతిష్ఠించింది. ఈ అరుదైన గౌరవం ద్వారా మార్టిన్ స్కోర్సెస్సీ, క్లింట్ ఈస్ట్‌వుడ్, క్వెంటిన్ టరంటినో, ఫ్రాన్సిస్ ఫోర్డ్ కపోలా వంటి ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజ దర్శకుల సరసన రాజమౌళి నిలిచారు.

జూలై 1, 2 తేదీల్లో జరిగిన ఈ వేడుక అనంతరం రాజమౌళి తన అనుభూతులను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "లుమియర్ మ్యూజియంను సందర్శించాను. నా సినిమాలు 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' ప్రదర్శితమవుతున్న స్క్రీనింగ్ రూమ్‌కు వెళ్ళిన సమయంలో ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ థియరీ ఫ్రెమాక్స్ నన్ను అక్కడి ప్రేక్షకులకు పరిచయం చేసి, ఒక సర్ ప్రైజ్ ఉందని చెప్పారు. నన్ను సినిమా పుట్టిన వీధిలోకి తీసుకెళ్లగా, అక్కడ ప్రపంచ ప్రఖ్యాత దర్శకుల పేర్లతో కూడిన ఫలకాలు కనిపించాయి. ఎరుపు రంగు వస్త్రంతో కప్పి ఉన్న ఒక ఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. దానిపై నా పేరు చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యాను. ఈ అరుదైన గౌరవానికి వినమ్రంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని రాజమౌళి వివరించారు.ఇటీవలే పారిస్‌లోని 'సినీమాథెక్ ఫ్రాన్సైస్' థియేటర్‌లో రాజమౌళి పేరుతో ఒక శాశ్వత సీటును కేటాయించిన సంగతి తెలిసిందే. తాజా గౌరవంతో ఆయన అంతర్జాతీయ ఖ్యాతి మరో మెట్టు ఎక్కింది. జూన్ చివరి వారం నుంచి జూలై మధ్య వరకు ఇన్‌స్టిట్యూట్ లుమియర్ రాజమౌళి చిత్రాలైన 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలతో ప్రత్యేక 'రెట్రోస్పెక్టివ్'ను నిర్వహిస్తోంది.

# ఇది కదా ఫ్యాన్స్ కోరుకునేది..!



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలన, రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నాడో తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ, ఢిల్లీలో మీటింగ్స్, పార్టీ కార్యక్రమాలు, మీటింగ్‌లు, అధికారులతో పర్యవేక్షణ ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన ఫుల్ బిజీగా ఉంటాడు. చేతికి గాయం అయినప్పటికీ ఆపరేషన్ వాయిదా వేసుకుని మరీ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. అంతగా బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ మళ్లీ కెమెరా ముందుకు వస్తాడని, ఆయన సినిమాల్లో నటిస్తాడని చాలా మంది అనుకోవడం లేదు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన నుంచి వచ్చిన సినిమాలన్నీ కూడా అంతకు ముందు కమిట్ అయిన సినిమాలే అనే విషయం తెల్సిందే. అయితే ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి బిజీగా ఉన్న క్రమంలోనూ పవన్ ఒక మూవీని కమిట్ అయ్యాడని, అది 'ఓజీ 2' అంటూ ఈ మధ్య కాలంలో తెగ ప్రచారం జరుగుతోంది. ఇటీవల దర్శకుడు సుజీత్ స్వయంగా పవన్ కళ్యాణ్ ను కలిసి ఓజీ 2 గురించి చర్చించడం జరిగింది. పవన్‌కి మాత్రమే కాకుండా ఆయన ఫ్యాన్స్‌కి ఎంతగానో నచ్చిన మూవీ ఓజీ. అందుకే ఆ సినిమాకు కొనసాగింపుగా ఫ్రాంచైజీలో మూవీ చేయాలని పవన్, సుజీత్ నిర్ణయించారు. ఆ సినిమా నిర్మాణంలో పవన్ సైతం నిర్మాణ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. ఓజీ ఫ్రాంచైజీ మూవీలో ఓజీ నిర్మాత ఉండక పోవచ్చు అనే ప్రచారం జరుగుతోంది. ఆ విషయం పక్కన పెడితే ఓజీ 2 గురించిన చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఫోటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగానే పవన్ కళ్యాణ్ ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ఇక మూవీ స్టిల్స్ అయితే సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో రెస్పాన్స్ ఉంటుంది. తాజాగా ఈ ఫోటో సోషల్ మీడియాలో కనిపించిన వెంటనే వైరల్ అయ్యింది.అభిమానులు, అన్ని వర్గాల వారు సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ కు చెందిన ఈ కొత్త స్టిల్‌ను తెగ షేర్ చేశారు. నిమిషాల వ్యవదిలోనే వైరల్ అయ్యింది. ఓజీ 2 హ్యాష్ ట్యాగ్‌తో చాలా మంది ఈ ఫోటోను షేర్ చేయడంతో మళ్లీ ఓజీ సినిమా గురించిన చర్చ మొదలైంది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఏం కోరుకుంటారో దర్శకుడు సుజీత్ అది ఇస్తాడని మరోసారి ఈ ఫోటోతో నిరూపితం అయ్యింది. చాలా సింపుల్ స్టిల్‌లో పవన్ కళ్యాణ్ చూపు తిప్పలేనంతగా ఆకట్టుకుంటున్నాడని అభిమానులు అంటున్నారు. బ్లాక్ హుడీలో గడ్డంలో పవన్ కళ్యాణ్ స్టైలిష్ అవతారంలో కనిపిస్తున్నాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ను ఇదే లుక్‌లో దర్శకుడు సుజీత్ ఓజీ 2 లో చూపించే అవకాశం కనిపిస్తుంది. ఇదే లుక్‌తో ఓజీ 2 వస్తే కచ్చితంగా ఫ్యాన్స్ కి మరో పెద్ద పండుగ అనడంలో ఎలాంటి సందేహం లేదు అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com